# ఖిలాఫత్ మహా గొప్పస్థాయి, శుభములు, వర్తమాన ఖలీఫా పట్ల అభిమానము, విధేయత, మన బాధ్యతలు

ప్రచురణ

నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్



Khilafat Ka Azimush Shan Maqam-o-Martaba,
Is ki Barakat, Khalifa-e-Waqt ki Mahabbat-o-Ita'at
Aur Hamari Zimmadarian
(Urdu)

Khilafat Maha Goppa sthai, Shubhamulu,
Varthamana Khalifa Patla Abhimanamu,
Vidheyata, Mana Badhyatalu
(Telugu)

وَاعْتَصِمُوْا بِحَبْلِ اللّٰهِ جَمِيْعًا وَّلَا تَفَرَّقُوْا

మీరందరు కలిసికట్టుగా అల్లాహ్ సూత్రమును పట్టుకొనుము.

(ఆలె ఇమ్రాన్:104)

# ఖిలాఫత్ మహా గొప్ప స్థాయి, శుభములు వర్తమాన ఖలీఫా పట్ల అభిమానము, విధేయత, మన బాధ్యతలు

**అనువాదము**

హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్

☼

**ప్రచురణ**

నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్

జిల్లా: గుర్దాస్‌పూర్-పంజాబ్

خلافت کا عظیم الشان مقام ومرتبہ، اسکی برکات
خلیفۂ وقت کی محبّت واطاعت اور ہماری ذمہ داریاں

Khilafat ka Azimush Shan Maqam-o-Martaba,
Is ki Barakat, Khalifa-e-Waqt ki Muhabbat-o-
Ita'at Aur Hamari Zimmadarian
(Urdu)

Prepared by
Mr. Syed Aftab Ahmad Nayyar
Mr. Muhammad Aarif Rabbani

Khilafat Maha Goppa sthai, Shubhamulu, Varthamana
Khalifa Patla Abhimanamu, Vidheyata, Mana Badhyatalu
(Telugu)

Telugu Translation By
Hafiz Syed Rasool Niyaz

First Edition : 2019
Copies : 1000

Published by : Nazarat Nashr-o-Isha'at,
Sadr Anjuman Ahmadiyya Qadian
Dist: Gurdaspur, Punjab, India,143516

Printed at : Fazl-e-Umar Printing Press Qadian

ఇతర వివరములకు సంప్రదించగలరు
www.alislam.org
www.ahmadiyyamuslimjamaat.in
Toll Free No: 1800-103-2131

# విషయ సూచిక


| క్ర.సం | విషయములు | పుట |
|---|---|---|
| 1. | తొలిపలుకులు | V |
| 2. | పరిచయము | 01 |
| 3. | ఖిలాఫత్ గొప్ప స్థాయి | 15 |
| 4. | ఖిలాఫత్ శుభములు | 21 |
| 5. | వర్తమాన ఖలీఫా పట్ల అభిమానము,<br>విధేయత మన బాధ్యతలు | 38 |
| 6. | ఖిలాఫత్ కా ఫైజాన్ (ఉర్దు పద్యము ఉర్దు భాషలో) | 66 |
| 7. | ఖిలాఫత్ కా ఫైజాన్ (ఉర్దు పద్యము తెలుగు భాషలో) | 67 |
| 8. | ఖిలాఫత్ శుభములు (ఉర్దు పద్యము:అనువాదము) | 68 |

# తొలి పలుకులు

హజ్రత్ మసీహ్ మౌఊద్, ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం పరమపదించిన తర్వాతి కాలము అనగా గత 110 సం॥ల నుండి అహ్మదియ్య జమాఅత్‌లో ఖిలాఫత్ శుభకరమైన వ్యవస్థ కొనసాగుట అహ్మదియ్య జమాఅత్ ప్రత్యేకత. అహ్మదియ్య జమాఅత్‌పై ఇది అల్లాహ్ తఆలా మహా గొప్ప వరము. నేడు ప్రపంచము దీనిని కోల్పోయినది. దీని స్థాపనకు శతవిధాలా ప్రయత్నించుచున్నది. కాని అల్లాహ్ తఆలా అనుగ్రహించనిదే వేలాది ప్రాపంచిక ప్రయత్నములు చేసినను ఈ వ్యవస్థను ఎవరు స్థాపించలేరు.

ఈ శుభకరమైన వ్యవస్థను అల్లాహ్ తఆలా అహ్మదియ్య జమాఅత్‌లో స్థాపించినందున అల్లాహ్ తఆలా కృపానుసారము ఇది అదృష్టవంతమైన జమాఅత్‌గా మారినది. దీని ద్వారా ప్రపంచవ్యాప్తముగా జమాఅత్ విద్యా, శిక్షణతో పాటు ఇస్లాం ప్రచార కార్యక్రమాలు వివిధ ప్రచార సాధనాలచే శరవేగంగా కొనసాగుచున్నవి. ఫల్‌హందులిల్లాహ్!

కనుక ఖిలాఫత్ ప్రాముఖ్యత, శుభముల దృష్ట్యా ఖిలాఫత్ గురించి గల బాధ్యతల పట్ల జమాఅత్ సభ్యులకు అవగాహన కల్పించుటకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్‌చే ఆమోదించబడిన మజ్లిసె శూరా 2015 సం॥ ప్రతిపాదన మేరకు నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్ ఈ పుస్తకమును "ఖిలాఫత్ మహా గొప్ప స్థాయి, శుభములు, వర్తమాన ఖలీఫా పట్ల అభిమానము, విధేయత, మన బాధ్యతలు" అను శీర్షికతో సిద్ధము చేయించెను.

ఈ పుస్తకమును రచించుటలో గౌ॥ మౌల్వీ సయ్యద్ అఫ్తాబ్ అహ్మద్ నయ్యర్, గౌ॥ మౌల్వీ ముహమ్మద్ ఆరిఫ్ రబ్బాని గారలైన జమాఅత్ మురబ్బీలు సహకరించిరి. దీనిని తెలుగు భాషలో గౌ॥ హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్ ఇంచార్జి తెలుగు డెస్క్ గారు అనువదించగా గౌ॥ షేఖ్ ముహమ్మద్ ఇబ్రాహీమ్ నాసిర్, గౌ॥ అమతుల్ ఖయ్యూమ్ ముబారక గారలు పునఃపరిశీలించి, ప్రూఫ్ రీడింగ్ చేసిరి. అల్లాహ్ తఆలా వారందరికి సత్ఫలితములు నొసంగు గాక!

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి ఆమోదముతో ఈ పుస్తకము ప్రచురించబడు చున్నది. అల్లాహ్ తఆలా దీనిని అన్ని విధాలా పాఠకులందరికి లాభదాయకము, శుభ ప్రదము చేయుగాక! ఆమీన్.

ఇట్లు

*హాఫిజ్ మఖ్దూమ్ షరీఫ్*

నాజిర్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

# పరిచయము

మానవజాతి జన్మ ఉద్దేశమును నెరవేర్చుటకు అల్లాహ్ తఆలా సందేశహరుల పరంపరను మొదలు పెట్టెను. కావున ప్రతి యుగంలో అల్లాహ్ తఆలా ప్రవక్తలు అవతరించినారు. వీరు అల్లాహ్ తఆలా ఖలీఫాలు (ఉత్తరాధికారులు) అనబడిరి. వీరు మానవజాతిని సన్మార్గములో నడిపించుటకు నిర్విరామంగా ప్రయత్నించిరి. ఈ దైవ సందేశహరులు సుదీర్ఘ పోరాటం తర్వాత దైవ పక్షమును స్థాపించి మానవత్వము వలన ఇతర మానవుల వలె ఈ ఇహలోకమునకు వీడ్కోలు పలికి తమ నిజమైన పోషకుని వద్దకు వెళ్లిపోయిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

సందేశహరులు మృతి చెందడంతో వారి అనుచరులు తీవ్ర దుఃఖానికి గురవుతారు. వారి స్థితి అగమ్యగోచరంగా మారుతుంది. వారి ఈ అచేతన పరిస్థితిని చూచి శత్రువులు సంబరాలు జరుపుకుంటారు. ఇటువంటి స్థితిలో అల్లాహ్ తఆలా వీరిని నిస్సహాయులుగా వీడడు. ఈ పక్షమును నడిపించుటకు పరమపదించిన సందేశహరుని బదులుగా ఒక ఉత్తరాధికారిని నిలుపుతాడు. అతడు పడిపోవుచున్న పక్షమును మరల నిలుపుతాడు. అనంతరం క్రమేణ ఆ పక్షము తన పనులను కొనసాగించుచు, తన లక్ష్యమును చేరుటకు ప్రయత్నించును. అల్లాహ్ తఆలా ఈ పవిత్ర పద్ధతి దైవ సంపూర్ణ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత కూడ పూర్తి అయినది. వారు పరమపదించిన తర్వాత హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు తఆలా అన్‌హును నిలిపి పవిత్ర ఖిలాఫత్ (రాషిదహ్)ను ప్రారంభించెను. ఈ పవిత్ర ఖిలాఫత్ ముప్పది (30) సంవత్సరముల వరకు కొనసాగెను. ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి

వసల్లం భవిష్యవాణి మేరకు ఈ పవిత్ర ఖిలాఫత్ వ్యవస్థ ముగిసెను. చివరి కాలము వరకు అది స్థాపించబడే అవకాశము లేకుండెను. అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీలు, వాగ్దానము ప్రకారము ఈ పవిత్ర ఖిలాఫత్ పర్వము తుది కాలములో ప్రవక్తృత్వ విధానములో ప్రారంభము కావలసియుండెను. ఈ విషయ వివరములు ఇట్లు గలవు. అల్‌జుమా అధ్యాయములోని ఈ క్రింది సూక్తులు అవతరించినప్పుడు

هُوَالَّذِىْ بَعَثَ فِى الْاُمِّيّٖنَ رَسُوْلًا مِّنْهُمْ يَتْلُوْا عَلَيْهِمْ اٰيٰتِهٖ وَ يُزَكِّيْهِمْ وَ يُعَلِّمُهُمُ الْكِتٰبَ وَالْحِكْمَةَ ۚ وَاِنْ كَانُوْا مِنْ قَبْلُ لَفِىْ ضَلٰلٍ مُّبِيْنٍ–وَّاٰخَرِيْنَ مِنْهُمْ لَمَّا يَلْحَقُوْا بِهِمْ

*(అల్ జుమా 62:3,4)*

అనగా అల్లాహ్ తఆలా నిరక్షరాస్యులలో (అరబ్బులలో) వారిలో నుండే ఒక గొప్ప ప్రవక్తను నియమించెను. అతడు వారికి దేవుని సూక్తులు చదివి వినిపించును. వారిని పవిత్రులుగా చేయును. వారికి గ్రంథపు, వివేకపు బోధ బోధించును. దీనికి ముందు వారు నిశ్చయముగా స్పష్టమైన దుర్మార్గములో పడి వుండిరి. వారిలో నుండే ఇంత వరకు వారితో కలియని ఇతరుల వైపు కూడ ఈ ప్రవక్తను పంపును. (అనగా అతని శిష్యువును, ప్రతిరూపముగా పంపును). ఇప్పటి వరకు కలవకున్నను భవిష్యత్తులో తప్పక కలుస్తారు.

మీరు మరల (ప్రతిరూపముగా) ఎవరిలో అవతరిస్తారని అనుచరులు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను సందేహమడిగిరి. ఆ సమావేశములో ఉపస్థితులైయున్న సల్మాన్ ఫార్సీ రజియల్లాహు తఆలా అన్‌హు భుజాన హస్తము వాల్చి వారు సల్లం ఇట్లనిరి.

لَوْ كَانَ الْاِيْمَانُ عِنْدَ الثُّرَيَّا لَنَالَهٗ رَجُلٌ مِنْ هٰؤُلَاءِ

అనగా ఒకప్పుడు విశ్వాసము ప్రపంచములో కనుమరుగై తోక చుక్క వరకు చేరినను ఫార్సీ ప్రజలలో నుండి ఒక వ్యక్తి ఆ విశ్వాసమును మరల ప్రపంచములో స్థాపించును.

*(బుఖారి కితాబుత్తఫ్సీర్ బాబ్ తఫ్సీర్ జుమా అధ్యాయము)*

మరో సందర్భమున వారు సల్లం ఇట్లనిరి.

سَلْمَانُ مِنَّا اَهْلَ الْبَيْتِ

*(తిబ్రాని కబీర్ వ ముస్తద్రక్ హాకిమ్, జామివుస్సఘీర్ సౌజన్యముతో)*

అనగా సల్మాన్ ఫార్సీ మన వారే. అనగా మన కటుంబ సభ్యులు.

ఈ అవతరించబోవు మసీహ్, మహ్దీ ఫార్సీయులలో నుండి అవతరించునని ఈ హదీసులో సూచన గలదు. ఈ రకంగా ప్రవక్త కటుంబ సభ్యులలో నుండి మహ్దీ అవతరించుననే మరో భవిష్యవాణి కూడ దైవికముగా పూర్తయినది.

ఈ విధంగా తుది కాలములో ఫార్సీ వంశీకులలో నుండి తనకు ప్రతి రూపముగా ఒకరు అవతరించునని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి చేసిరి. దీని మరింత వివరణ మరికొన్ని హదీసులలో గలదు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపినారని హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు తఆలా అన్హు ఇట్లు ఉల్లేఖించిరి.

كَيْفَ اَنْتُمْ اِذَا نَزَلَ ابْنُ مَرْيَمَ فِيْكُمْ وَاِمَامُكُمْ مِنْكُمْ۔

*(సహీ బుఖారి కితాబ్ అహాదీసుల్ అన్బియా,*
*బాబ్ నుజూలె ఈసా ఇబ్నె మర్యమ్)*

అనగా మరియమ్మ కుమారుడు మీలో అవతరించినప్పుడు మీ పరిస్థితి ఎట్లుండును. మరియమ్మ కుమారుడు ఎవడో మీకు తెలుసు. ఎందుకనగా అతడు మీకు ఇమామ్‌గా అవతరించును, (ఓ నా సమాజ ప్రజలారా!) అతడు మీలోనే పుట్టును.

ఈ వాస్తవికతను మరో హదీసులో కూడ ఇట్లు స్పష్టము చేసిరి. అవతరించు ఈ మసీహ్‌యే మహ్దీగా అవతారమెత్తును. అనగా ఒకే

వ్యక్తికి మసీహ్, మహ్దీ అను రెండు నామములు లభించును. ఇట్లనిరి.

وَلَا الْمَهْدِیُّ اِلَّا عِیْسَی ابْنَ مَرْیَمَ

*(ఇబ్నె మాజ బాబ్ షిద్దతుజ్జమాన్ పుట 257 మిస్రి,*
*కన్జుజల్ ఉమ్మాల్ సంపుటి 7 పుట 156)*

అనగా మరియమ్మ కుమారుడే మహ్దీగా అవతరించును.

ఈ అవతరించు ఇమామ్ అవతరణ సమయమును కూడ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ప్రస్తావించిరి.

اِذَا مَضَتْ اَلْفٌ وَّ مِأَتَانِ وَاَرْبَعُوْنَ سَنَةً یَبْعَثُ اللّٰهُ الْمَهْدِیَّ

*(నజ్మస్సాఖిబ్ సంపుటి 2 పుట 209)*

అనగా పన్నెండు వందల నలుబది సంవత్సరములు గడిచినప్పుడు అల్లాహ్ తఆలా మహ్దీని పంపును.

ఆ మసీహ్, మహ్దీ స్థాయిని తెలుపుచు వారు సల్లం ఇట్లనిరి.

لَیْسَ بَیْنِیْ وَبَیْنَهٗ نَبِیٌّ یَعْنِیْ عِیْسٰی وَاِنَّهٗ نَازِلٌ فَاِذَا رَأَیْتُمُوْهُ فَاعْرِفُوْهُ

*(అబూదావూద్ కితాబుల్ మలాహిమ్ బాబ్ ఖురూజుద్దజ్జాల్)*

అనగా అవతరించు మసీహ్ మరియు నా మధ్య మరే ప్రవక్త అవతరించడు. మసీహ్ తప్పక మీలో అవతరించును. కావున అతడు అవతరించినప్పుడు మీరతనిని చూడగానే గుర్తు పట్టండి.

సహీ ముస్లింలోని ఒక హదీసులో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకే వాక్యములో అవతరించు మసీహ్ సందేశహరుడు (నబి) అని పదే పదే ప్రస్తావించిరి. వారిట్లనిరి.

وَ یُحْصَرُ نَبِیُّ اللّٰهِ عِیْسٰی وَاَصْحَابُهٗ ... فَیَرْغَبُ نَبِیُّ اللّٰهِ عِیْسٰی وَاَصْحَابُهٗ ... ثُمَّ یَهْبِطُ نَبِیُّ اللّٰهِ عِیْسٰی وَ اَصْحَابُهٗ ... فَیَرْغَبُ نَبِیُّ اللّٰهِ عِیْسٰی و اَصْحَابُهٗ اِلَی اللّٰهِ ---- الخ

*(ముస్లిం బాబ్ జిక్రుద్దజ్జాల్)*

అనగా యాజూజ్ మాజూజ్ హయాంలో వాగ్దత్త మసీహ్ అవతరించినప్పుడు మసీహ్ దైవ సందేశహరుడు, అతని అనుచరులు శత్రువు గుప్పిటిలో బంధీలగుదురు....అప్పుడు మసీహ్ దైవ సందేశహరుడు, అతని అనుచరులు అల్లాహ్ తఆలా ఆస్థానములో అతి దుఃఖముతో దుఆ చేయుదురు, వినమ్రతతో అల్లాహ్ శరణు కోరుదురు.... ఈ దుఆ ఫలితముగా మసీహ్ దైవ సందేశహరుడు, అతని అనుచరులు కష్టముల సుడిగుండము నుండి మోక్షము పొంది శత్రువుల సమూహములో ప్రవేశింతురు. కాని అక్కడ మరల క్రొత్త రకమైన కష్టములు ఎదురగును. ...అప్పుడు మరల మసీహ్ దైవ సందేశహరుడు, అతని అనుచరులు అల్లాహ్ తఆలా ఆస్థానములో అతి దుఃఖముతో దుఆ చేయుచు వినమ్రతతో మోకరిల్లుదురు. అల్లాహ్ తఆలా అప్పుడు వారి కష్టములను దూరము చేయును.

ఈ హదీసులో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకే వాక్యములో మసీహ్ మౌవూద్ గురించి నాలుగు సార్లు నబియుల్లాహ్ అనే పదములు పలికినారు.

పైన ప్రస్తావించిన భవిష్యవాణీల ప్రకారము తుది కాలములోని 13వ శతాబ్ది చివరలో మసీహ్, మహ్దీ అవతరించునని స్పష్టమగుచున్నది. వారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు సంపూర్ణ ప్రతిరూపముగా అవతరింతురు. అల్లాహ్ తఆలా వారికి ప్రవక్తృత్వ స్థాయి అందించును. ఈ భవిష్యవాణీల ప్రకారము సరిగ్గా 13వ శతాబ్ది చివరలో హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని గారు తాను మసీహ్, మహ్దీ అని ప్రకటించుకొనిరి. ఒక సువార్తవాణిలో అల్లాహ్ తఆలా వారినిట్లు సంబోధించెను.

جَعَلْنَاكَ الْمَسِيْحَ ابْنَ مَرْيَمَ

అనగా మేము మరియమ్మ కుమారుడిగా నీకు అవతారము ప్రసాదించితిమి. *(ఇజాల ఔహామ్ పుట 632)*

ఇదే విధంగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ అనుసరణ, విధేయత వలన భవిష్యవాణీలకనుగుణంగా అల్లాహ్ తఆలా వారికి సామాజిక ప్రవక్త స్థాయిని ప్రసాదించెను. ఈ స్థాయి గురించి వారిట్లు తెలిపిరి.

"మన నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంపై ప్రవక్తృత్వము అంతమైనది. పవిత్ర ఖుర్ఆన్ తప్ప మనకు మరొక గ్రంథము లేనే లేదు. గత గ్రంథములకంటే ఉత్తమమైనది. ముహమ్మదీయ శాసనము తప్ప మనకు మరొక శాసనము లేదు. నిస్సందేహంగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా నా పేరు ప్రవక్త అని పెట్టబడెను. వారి సంపూర్ణ విధేయత శుభములలో ఇదొక అదనపు విషయము. నేను నా వ్యక్తిత్వంలో ఎలాంటి విశిష్టత కలిగిలేను. నేను పొందినదంతయు ఆ పవిత్ర ఉనికి వల్లనే పొందినాను. నా ప్రవక్తృత్వము అనగా అల్లాహ్ తఆలా దృష్టిలో అధిక దైవసంభాషణ మాత్రమే. ఇంతకు మించి ఎక్కువ ప్రకటించుకున్న లేదా తన మనసుకు అధిక ప్రాధాన్యతనిచ్చిన లేదా తన గురించి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం విధేయత అవసరం లేదని భావించిన వ్యక్తిపై దైవ శాపము పడును. మన రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సర్వోన్నత ప్రవక్త. వారిపై ప్రవక్తృత్వము అంతమైనది. స్వతంత్ర ప్రవక్తృత్వమును ప్రకటించుట ఎవరికి తగదు. ఇప్పుడు కేవలం అధిక దైవసంభాషణ మాత్రమే మిగిలినది. అది కూడ ప్రవక్త విధేయతతో ముడిపడియున్నది. లేనిచో అది కూడ లభించదు. అల్లాహ్ ప్రమాణముగా! నాకీ స్థాయి ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం కాంతి కిరణాల వల్లనే లభించినది. వాస్తవ రూపంలో కాక ఛాయరూపంలో మాత్రమే అల్లాహ్ తఆలా నా పేరు ప్రవక్త అని పెట్టెను. కనుక ఇక్కడ అల్లాహ్ తఆలా ప్రకోపము లేదా రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకోపము ఉప్పొంగే అవకాశము లేదు. ఎందుకనగా నా సంస్కరణ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం రెక్కల నీడన జరిగినది. నేను నబీ

కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అడుగుజాడలనే అనుసరించుచున్నాను. నేను నా తరపున ఏ విషయము చెప్పలేదు. అల్లాహ్ తఆలా నాకు తన సువార్త వాణి ద్వారా తెలిపిన విషయమునే నేను అనుసరించినాను. కావున ఇప్పుడు నేను ప్రజల బెదిరింపులకు తలొగ్గను.”

*(అల్‌ఇస్తిఫ్తా-రూహాని ఖజాయిన్ సంపుటి 22 పుట 688,689)*

వారు అలైహిస్సలాం 1889వ సం॥లో ‘జమాఅతె అహ్మదియ్యా ముస్లిమ’ అను నామముతో ఒక పవిత్ర జమాఅత్‌ను స్థాపించారు. వారి జీవితమంతా ఇస్లాంను ప్రపంచ నలుమూలలో విజయపథంలో నడిపించుటలో నిమగ్నమైయుండిరి. వారు రచించిన 80 కంటే ఎక్కువ పుస్తకములు ఈ విషయమును స్పష్టము చేయుచున్నవి. ఈ విషయములో వారికి తెలిసిన తెలియనివారి సాక్ష్యములు గలవు. ఇస్లాం విజయము కొరకు వారెలా తమ జీవితమును ధారపోసినారో ప్రపంచానికి స్పష్టముగా అవగతమగును.

అల్లాహ్ తఆలా అభీష్టము మేరకు వారు అలైహిస్సలాం తమపై విధించబడిన బాధ్యతలను ఎంతో చక్కగా నిర్వర్తించారు. తుది శ్వాస వరకు ఈ లక్ష్యమును చేధించుటకు తమ జీవితములోని ప్రతి క్షణమును త్యాగము చేసిరి. ఇందుకొరక పవిత్ర జమాఅత్ (సంస్థ)ను స్థాపించిరి. వారు మృతి చెందిన తర్వాత వారి లక్ష్యములు ఆవిరై జమాఅత్ అంతమగునని శత్రువులు భావించిరి. కాని అల్లాహ్ తఅలా తన వాగ్దానము మేరకు ఖిలాఫత్ (ఉత్తరాధికాదిత్వ) వ్యవస్థను ప్రారంభించెను. అల్లాహ్ తఆలా ఇట్లనెను.

وَعَدَ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ وَعَمِلُوا الصّٰلِحٰتِ لَيَسْتَخْلِفَنَّهُمْ
فِي الْاَرْضِ كَمَا اسْتَخْلَفَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ۪ وَلَيُمَكِّنَنَّ لَهُمْ
دِيْنَهُمُ الَّذِي ارْتَضٰى لَهُمْ وَلَيُبَدِّلَنَّهُمْ مِّنْۢ بَعْدِ خَوْفِهِمْ اَمْنًا ؕ

يَعْبُدُوْنَنِيْ لَا يُشْرِكُوْنَ بِيْ شَيْئًا وَ مَنْ كَفَرَ بَعْدَ ذٰلِكَ فَأُولٰٓئِكَ هُمُ الْفَاسِقُوْنَ ۝

*(అన్నూర్ 24:56)*

అనగా మీలో విశ్వాసము నవంలభించి సత్కర్మలు చేయువారితో అల్లాహ్ ఇట్లు ధృఢవాగ్దానము చేసియున్నాడు. వారికి పూర్వమున్న వారిలో నుండి ఉత్తరాధికారులుగా (ఖలీఫా) చేసినట్లు వారిని తప్పక భూమిపై అతడు ఉత్తరాధికారులుగా చేయును. వారి కొరకు అల్లాహ్ వారి ధర్మముగా ఎన్నుకొనిన దానికి తప్పక వైభవము నొసంగెను. వారి భయస్థితి తరువాత తప్పక వారిని శాంతియుత స్థితిలో మార్చి వేయును. వారు నన్ను ఆరాధింతురు. నాతో ఎవడిని భాగస్వామిగా చేయరు. దీని తరువాత కూడ ఎవడేని కృతఘ్నుత తెలిపినచో వీరే అవిధేయత తెలుపువారు.

ప్రతి ప్రవక్తృత్వము తర్వాత ఖిలాఫత్ ఏర్పడునని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపినట్లు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ సహల్ రజియల్లాహు తఆలా అన్హు ఉల్లేఖించిరి.

*(కన్జుల్ ఉమ్మాల్, కితాబుల్ ఫితన్ మిన్ ఖస్మిల్ అఫ్ఆల్. ఫసల్ ఫీ ముతఫర్రిఖాతిల్ ఫితన్ సంపుటి 11 పుట 115 హదీస్ నం. 31444)*

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉల్లేఖించినట్లు హజ్రత్ హుజైఫ రజియల్లాహు తఆలా అన్హు ఉల్లేఖించిరి.

మీలో ప్రవక్తృత్వము కొనసాగును. అనంతరం ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫత్ ఏర్పడును. అనంతరం బాధాతప్త రాజరికము ఏర్పడును. ఆ తర్వాత క్రూర రాజరికము ఏర్పడును. తదుపరి ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫత్ ఏర్పడును. అనంతరం వారు మౌనము దాల్చిరి.

*(ముస్నద్ అహ్మద్ హదీస్ నం. 17680)*

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిన ఈ భవిష్యవాణీల

ప్రకారము హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాతు వస్సలాం పరమపదించిన తర్వాత ఎంతో శుభకరమైన గొప్ప అహ్మదియ్య ఖిలాఫత్ వ్యవస్థ ప్రారంభమైనది. దీనిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వితీయ దైవ శక్తి (ఖుద్రతె సానియా) అని పేర్కొనిరి. ఖిలాఫత్ శుభవార్త అందించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"ఇది అల్లాహ్ తఆలా సాంప్రదాయము. అనగా మానవుణ్ణి భూమిపై పుట్టించినప్పటి నుండి అతడు తన సందేశహరులకు, ప్రవక్తలకు సహాయము చేస్తూ, వారికి విజయాన్ని చేకూరుస్తాడనే ఈ సాంప్రదాయాన్ని నిరంతరం కొనసాగిస్తు వచ్చాడు. దీనిని గూర్చి అతడిట్లు నుడివెను.

كَتَبَ اللّٰهُ لَاَغْلِبَنَّ اَنَا وَرُسُلِىْ

*(అల్ ముజాదిలహ్ 58:22)*

(అనగా నేను నా ప్రవక్తలు గెలుపొందుదురని అల్లాహ్ నిర్ణయించివున్నాడు.) ఆ విజయమేమనగా అల్లాహ్ తర్కము భూమిపై పూర్తి కావాలని, దానిని ఎవరు ఎదుర్కోకూడదని ప్రవక్తలు, సందేశహరులు అభిప్రాయ పడుతుంటారో అదే విధముగా అల్లాహ్ గొప్ప చిహ్నముల ద్వారా వారి నిజాయితిని బహిర్గతపరుచును. ఏ యదార్థమునైతే వారు ప్రపంచములో వ్యాపింపజేయదలిచారో దాని బీజము వారి హస్తములతోనే విత్తడము జరుగుతుంది. కాని వారి హస్తములతో దానిని సంపూర్ణం చేయడు. అపజయ భయాన్ని కలిగించు సమయములో వారికి మరణమిచ్చి వారి విరోధులకు పరిహసించుటకు, వేళాకోళానికి, నిందించుటకు, దూషించుటకు అవకాశము కల్పించును. వారు పరిహసించిన తరువాత తన శక్తి రెండవ హస్తమును ప్రదర్శించి అసంపూర్ణ లక్ష్యాలను సంపూర్ణ స్థాయిలో అభివృద్ధి పరచు సామాగ్రిని కల్పిస్తాడు. అనగా రెండు రకాల శక్తిని ప్రదిర్శస్తాడు. (1) ప్రథమ: స్వయముగా ప్రవక్తల హస్తాల ద్వారా తన సృష్టి హస్తాన్ని ప్రదర్శిస్తాడు. (2) ద్వితీయ: ప్రవక్త మరణానంతరము

కష్టాలు ఎదురైనప్పుడు, శత్రువులు బలాన్ని ప్రయోగిస్తూ ఇక వీరి పని చెదిరిపోయినదని ఆలోచింతురు, ఇక ఈ సంఘము నాశనమగునని విశ్వసింతురు. సంఘ సభ్యులు కూడ కలవరపడుదురు. వారి ధైర్యము క్షీణించిపోవును. కొందరు దురదృష్టవంతులు మతభ్రష్టులగుదురు. అప్పుడు అల్లాహ్ రెండవ సారి తన బలమైన సృష్టిని ప్రదర్శిస్తాడు. కూలిపోవు సంఘాన్ని పటిష్టపరుచును. కావున చివరి వరకు సహనము వహించువారు ఈ మహత్యమును చూడగలరు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు తఆలా అన్‌హు సమయంలో ఈ విధముగానే జరిగినది. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణం అకాల మరణముగా భావించబడినది. ఎందరో అజ్ఞాన అరణ్యవాసులు మతభ్రష్టులైరి. అనుచరులు రజియల్లాహు అన్‌హుమ్ సైతం పిచ్చివారిగా మారిపోయిరి. అప్పుడు అల్లాహ్ తఆలా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు తఆలా అన్‌హును ఉత్తరాధికారి (ఖలీఫా) గా నియమించి రెండవ సారి తన సృష్టి నిదర్శనము చూపెను. నాశనమగుచున్న ఇస్లాంను రక్షించెను.

وَلَيُمَكِّنَنَّ لَهُمْ دِيْنَهُمُ الَّذِى ارْتَضٰى لَهُمْ
وَلَيُبَدِّلَنَّهُمْ مِّنْۢ بَعْدِ خَوْفِهِمْ اَمْنًا ؕ

(అన్నూర్ 24:56)

(అనగా వారి కొరకు అల్లాహ్ వారి ధర్మముగా ఎన్నుకొనిన దానికి తప్పక వైభవము నొసంగెను. వారి భయస్థితి తరువాత తప్పక వారిని శాంతియుత స్థితిలో మార్చి వేయును.)

ఇచ్చిన తన ఈ వాగ్దానమును పూర్తి చేసెను....

కనుక ఓ ప్రియులారా! ఆది నుండి అల్లాహ్ పద్ధతి ఇదే. విరోధుల రెండు అసత్యానందములను నశింపజేయుటకు అల్లాహ్ రెండు శక్తులను ప్రదర్శిస్తాడు. కావున అల్లాహ్ తన ప్రాచీన పద్ధతిని విడిచి పెట్టుట ఇప్పుడు అసాధ్యము. అందు వలన నేను మీ ముందు ప్రస్తావించిన విషయము గూర్చి మీరు దుఃఖించకుము. మీ హృదయములు కలత చెందకూడదు.

ఎందుకనగా మీరు ద్వితీయ శక్తిని చూడటము అనివార్యము. దాని రాక మీ కొరకు చాలా ఉత్తమమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది....నేను అల్లాహ్ వైపు నుండి ఒక శక్తి రూపములో అవతరించాను. నేను అల్లాహ్ వైపు నుండి శరీర ఆకృతి దాల్చిన ఒక సంపూర్ణ దైవ శక్తిని. నా తరువాత మరికొందరు అవతరింతురు. వారు ద్వితీయ శక్తిని ప్రదర్శింతురు. కావున మీరందరు అల్లాహ్ ద్వితీయ శక్తి కొరకు ఏకమై ప్రార్థనలు చేయండి. ప్రతి దేశములోని పుణ్య పురుషులు ఏకమై ద్వితీయ శక్తి ఆకాశము నుండి అవతరించవలెనని, మీ అల్లాహ్ ఎంత శక్తి గలవాడో మీకు చూపవలెనని ప్రార్థనలు చేయవలెను."

*(అల్ వసియ్యత్–రూహాని ఖజాయిన్*
*సంపుటి 20 పుట 304–306)*

ఈ విషయము గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు ఇట్లనిరి.

"ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత ఖిలాఫత్ ఏర్పడినట్లే మరల ఖిలాఫత్ పరంపర మొదలగునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనలతో నిరూపితమగును. వారి ఖలీఫాల విధేయత అనివార్యమగును. సంస్థకు నిజమైన బాధ్యులు వారే అగుదురు."

*(ఖిలాఫత్ అలా మిన్హాజిన్నుబువ్వత్ సంపుటి 3 పుట 601)*

దీని ప్రకారము మే 1908లో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం పరమపదించిన తర్వాత హజ్రత్ హాఫిజ్ హకీమ్ మౌలానా నూరుద్దీన్ రజియల్లాహు తఆలా అన్హు ప్రథమ ఖలీఫాగా ఎన్నికైరి. 1914వ సం॥లో హజ్రత్ హాఫిజ్ హకీమ్ నూరుద్దీన్ రజియల్లాహు తఆలా అన్హు ప్రథమ ఖలీఫా గారి తర్వాత హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ రజియల్లాహు తఆలా అన్హు ద్వితీయ ఖలీఫాగా ఎన్నికైరి. వారు అస్తమయమైన తర్వాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు మూడవ ఖలీఫాగా హజ్రత్ మిర్జా నాసిర్

అహ్మద్ రహిమహుల్లాహు తఆలా ఎన్నికైరి. వారు గడించిన తర్వాత 1982వ సం॥లో హ(జత్ మిర్జా తాహిర్ అహ్మద్ రహిమహుల్లాహు తఆలా ఎన్నికైరి. 2003వ సం॥లో వారు రహిమహుల్లాహు తఆలా మృతి చెందిన తర్వాత మన ప్రస్తుత ఇమామ్ హ(జత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఐదవ ఖలీఫాగా ఎన్నికైరి. ప్రస్తుతం వీరి నాయకత్వములో అహ్మదియ్య జమాఅత్ మూడు పువ్వులు ఆరు కాయలుగా ప్రగతి పథంలో ముందుకు దూసుకుపోతున్నది.

అల్లాహ్ మన ప్రియతమ ఇమామ్ హ(జత్ సాహిబ్జాదహ్ మిర్జా మస్రూర్ అహ్మద్ గారు ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్‌నకు ఆయురారోగ్యములతో కూడిన సుదీర్ఘ, క్రియాశీలక జీవితము ప్రసాదించు గాక! వారి కరుణామయ నీడ మన తలలపై సదా పడుచుండుగాక! వారి పవిత్ర హయాంలో నిజమైన ఇస్లాం అహ్మదియ్యత్‌నకు విజయము లభించుగాక! ఆమీన్.

ఇన్‌షాఅల్లాహ్ ఈ సంస్థ అభివృద్ధి చెందుచుండును. అల్లాహ్ తఆలా ఇష్టానుసారము ఈ అద్భుత ద్వితీయ దైవ శక్తి రూపంలో ఖలీఫాలు ఎల్లప్పుడు ఏర్పడుదురు. ఎందుకనగా మన అల్లాహ్ తఆలా వద్ద ద్వితీయ, తృతీయ, చతుర్థ, నాలుగవ శక్తి మొదలగునవి యున్నవి. ఈ విషయమును తెలుపుచు హ(జత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లనిరి.

“నేను వెళ్లిపోవుచున్నాను కాని అల్లాహ్ తఆలా మీ కొరకు ద్వితీయ శక్తిని పంపునని హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనిరి. కాని నేను తెలుపునదేమనగా మన అల్లాహ్ వద్ద ద్వితీయ శక్తి మాత్రమే లేదు. అతని వద్ద మూడవ శక్తి కూడ యున్నది. అతని వద్ద నాలుగవ శక్తి కూడ యున్నది. ప్రథమ శక్తి తర్వాత ద్వితీయ శక్తి బహిర్గతమైనది. ద్వితీయ శక్తి తర్వాత తృతీయ శక్తి వచ్చును. తృతీయ శక్తి తర్వాత నాలుగవ శక్తి

వచ్చును. చతుర్థ శక్తి తర్వాత ఐదవ శక్తి కూడ వచ్చును. ఐదవ శక్తి తర్వాత ఆరవ శక్తి కూడ వచ్చును. దైవ హస్తము ప్రజలకు మహిమలను చూపుచుండును. ఏ ఉద్దేశ్యమును పూర్తి చేయుటకు అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను మొదటి ఇటుకగా, నన్ను ద్వితీయ ఇటుకగా చేసెనో ఆ పథకము, ఉద్ధేశ్యమునకు ఆటంకము కలిగించుటకు ప్రపంచములోని ఎటువంటి పెద్ద శక్తి లేదా మహా గొప్ప చక్రవర్తి కూడ నిలబడలేడు. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సారి ఇట్లనిరి. ధర్మము ప్రమాదములో యున్నప్పుడు అల్లాహ్ తఆలా దానిని రక్షించుటకు పారసీకులలోని కొందరు వ్యక్తులను పంపును. ఆయా వ్యక్తులలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకరు. నేను కూడ ఒకడిని. కాని ఇస్లాం వైభవమును స్థాపించుటకు, దాని పునాదులను ధృఢపరచుటకు పారసీకులలోని ఇంకొందరు కూడ అవతరించే అవకాశమున్నది.”

*(అల్ ఫజల్ 22 సెప్టెంబర్ 1950 పుట 6-7,*
*అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 23 - 29 మే 2014)*

ఈ ద్వితీయ శక్తికి ప్రతిరూపములైన ఖలీఫాల నాయకత్వములో అహ్మదియ్య జమాఅత్ అతి వేగంగా అభివృద్ధి చెందుచున్నదని అహ్మదియ్య చరిత్ర సాక్షిగా నిలుస్తున్నది. నేడు ప్రపంచములో జమాఅత్‌నకు ఒక ప్రత్యేక స్థాయి ఏర్పడినది. ఇది ప్రజా సేవ, ఇస్లాం ప్రచారము, ధార్మిక శిక్షణ, సంస్కరణ కార్యాకలాపాలలో ముందంజలో యున్నది. 24 గం॥ల టి.వి.ప్రసారాలు, రేడియో, ప్రెస్ మరియు మీడియా, లీఫ్ లెట్స్ మొదలగు సాధనాల ద్వారా ఇస్లాం స్వచ్ఛమైన సందేశమును ప్రపంచములోని నలుమూలలో వ్యాపింపజేయుచున్నది. విద్యా, ఆరోగ్య రంగములలో లేదా మంచి నీటి సరఫరా, నిరుపేదల చికిత్స వంటి విషయములలో నిరుపేదలకు సహాయం అందించబడుచున్నది. ఇదే విధంగా ప్రేమ, శాంతి, సోదరభావము, దేశ చట్టాల గౌరవములో ఇది ప్రసిద్ధి చెందినది.

ఇస్లాం నిజమైన చిత్రమును ప్రపంచమునకు చూపించుచున్నందున ముస్లిమేతరులు ఇస్లాం నిజమైన బోధనను తెలుసుకుంటున్నారు. పవిత్ర ఖుర్‌ఆన్, ఇస్లామీయ సాహిత్య ప్రచారములో అహ్మదియ్య జమాఅత్‌నకు మరెవ్వరు సాటి లేరు. నేడు ప్రపంచ పటంలోని 213 దేశములలో సుస్థిర పునాదులతో ఈ సంస్థ స్థాపించబడినది.

ఖిలాఫత్ వరము వలన పరస్పరం ఐక్యత, సమైఖ్యత, గట్టి విశ్వాసము, సత్కర్మల నిధులతో జమాఅత్ ఒక అత్యంత సురక్షిత కోటలా సిద్ధమైనది. ముందుగానే ప్రటకించిన శుభములను అధిక భాగంలో పొందెను. అహ్మదియ్య ఖిలాఫత్ నాయకత్వములో అహ్మదియ్య జమాఅత్ అనగా నిజమైన ఇస్లాం ప్రపంచములోని నలువైపుల వ్యాపించుచున్నది. తండోపతండాలుగా ప్రజలు ఇస్లాంలో చేరుచున్నారు. అల్లాహ్ తఆలా సహాయము అనుక్షణం అందుచున్నట్లు అనుభవమగుచున్నది.

సారాంశమేమనగా ఖిలాఫత్ వలన అహ్మదియ్య జమాఅత్ అల్లాహ్ తఆలా అంతులేని శుభములను ఆకర్షించుచున్నది. తద్వారా దైవ కాంతులతో లబ్ది పొందుచున్నది. ఇందుకు భిన్నంగా ఖిలాఫత్ తిరస్కృతులు అపజయము, అవమానము, విభేదాలను ఎదుర్కొంటున్నారు.

ఖిలాఫత్ వరమును ఇతర ప్రాపంచిక వరములతో పోల్చుట అవివేకమగును. ఈ దైవ త్రాడు పూసలు ఒక వైపు అల్లాహ్ తఆలా మరో వైపు విశ్వాసులలో అల్లియున్నవి. నియమములను పాటించిన నిష్టాపరులైన విశ్వాసులకు ప్రగతి పథంలో ముందుకెళ్లుటకు, తమ జీవిత లక్ష్యమును చేరుటకు ఈ ఆధ్యాత్మిక వ్యవస్థ గట్టి, పారదర్శకమైన మార్గదర్శనము అందించెనని చరిత్ర సాక్షిగా యున్నది. ధర్మమునకు స్థిరత్వము లభించడంతో పాటు ఎల్లప్పుడు విశ్వాసుల భయ స్థితులు సదా శాంతియుత వాతావరణములోకి మారెను. దైవ ఏకత్వ పతాకములు రెపరెపలాడగా విగ్రహారాధన విగ్రహాలు నేలమట్టమైనట్లు కనిపించును. ప్రవక్తృత్వ కార్యక్రమాలు కొనసాగుచున్నట్లు అవగతమయ్యెను.

ఈ వరము వలన మనము అల్లాహ్ తఆలాకు ఎన్ని కృతజ్ఞతలు తెలిపినా తక్కువే. ఈ అల్లాహ్ తఆలా వరపు ప్రామఖ్యత గురించి నిజమైన అవగాహన, చైతన్యం కలిగించుకొని దానిని గౌరవించుచు, ఖిలాఫత్ విధేయత వహించుట మన ప్రథమ కర్తవ్యం.

అహ్మదియ్య ఖిలాఫత్ శుభము కొనసాగుచున్నది. కాని దీనితో లబ్ది పొందుటకు ఈ ఆకాశ వ్యవస్థను అర్థము చేసుకోవలసిన అవసరం ఎంతైనా వున్నది. దీని స్థాయి అంతస్థును అర్థము చేసుకోవలెను. ప్రాపంచిక బంధుత్వములలో ఎక్కడా కనిపించని విధంగా అహ్మదియ్య ఖిలాఫత్‌తో వినమ్రత, విశ్వసనీయత, అభిమానముతో కూడిన బంధము ఏర్పరచుకోవలెను. దీనికి సంబంధంచిన నియమములను పాటించవలెను. తద్వారా మనము మాత్రమే కాక మన తరతరాలు కూడ దీనితో ప్రయోజనము పొందును.

## ఖిలాఫత్ గొప్ప స్థాయి

అహ్మదియ్య ఖిలాఫత్ మహా గొప్ప ప్రాముఖ్యత గలది. ఆకాశ నాయకత్వము అయిన ప్రవక్త మృతి చెందిన తర్వాత అతని లక్ష్యమును నెరవేర్చుటకు అతని ఉత్తరాధికాదిత్వముగా ఏర్పడినందున దీని ప్రాముఖ్యతను మంచిగా అంచనా వేయవచ్చును. సదా అల్లాహ్ తఆలా సహాయ సహాకర వాగ్దానములు దీనికి తోడు గలవు. కావున అడుగడుగునా సహాయములు లభించుచున్నవి. దీని పనులలో ఎవరు సహాయకారిగా వున్నారని ప్రపంచము ఆశ్చర్యానికి గురగును. ఖిలాఫత్ హెూదా బహుకరించబడిన వ్యక్తి ప్రవక్తృత్వ కాంతితో ప్రకాశించును. అతడు ప్రవక్త విశిష్టతలు, ప్రత్యేకతలు కలిగివుండును. ప్రవక్త శుభముల నుండి భాగము పొందును. పవిత్ర జమాఅత్ ఎన్నుకొనినను ఖలీఫాను అల్లాహ్ తఆలా స్వయంగా నిలబెట్టును. అల్లాహ్ తఆలా ప్రసాదించిన

హోదా అయినందున, ప్రవక్త ఉత్తరాధికారి అయినందున ఒక ఖలీఫా ఎన్నడు తొలగింపునకు గురికాడు. ఇటువంటి వ్యక్తికి అల్లాహ్ తఆలా స్వయంగా ఉపాధ్యాయునిగా మారి అతనికి జ్ఞానములు ప్రసాదించును. ఒక వైపు విశ్వాసుల మనసులో అతని ప్రేమానురాగమును నింపి మరో వైపు అతని హృదయములో వారి కొరకు ఆప్యాయత, అనురాగమును పూరించును. అందువలన వారికి బాధ కలిగినచో అతడు తల్లడిల్లును, వారి కొరకు దుఆలు చేయును. అతనికి దుఆల ఆమోద మహిమ లభించును. అతనికి ఒక అసాధారణ వైభవము ప్రసాదించబడును. ప్రపంచ ప్రజలందరు అతని విధేయత వహించవలసినదే. విశ్వాసులు అతని విధేయత తప్పక వహించవలెను. అతని పట్ల విముఖత చూపి మరణించుట మూర్ఖత్వ మరణమగును. అతని విధేయత అల్లాహ్ తఆలా, అతని ప్రకవ్త విధేయత అనబడును. ఖలీఫా తన కాలములో భూలోకంలో అల్లాహ్ తఆలాకు అతి ప్రసన్నుడైన దూతగా యుండును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖిలాఫత్ స్థాయి వాస్తవికతను తెలుపుచు ఇట్లనిరి.

"ఖలీఫా వాస్తవానికి ప్రవక్త ఛాయగా యుండును. ఒక మానవుడు సదా జీవించే అవకాశము లేనందున మానవులలో ఉత్తములైన, ఔన్నతులైన ప్రవక్తలు ఛాయరూపంలో ప్రళయ దినము వరకు యుండాలని అల్లాహ్ తఆలా ఇలా నిర్ణయించెను. ప్రపంచము ఎన్నడు ప్రవక్తృత్వ వరములు, శుభములను కోల్పోకూడదనే ఉద్ధేశముతో అతడు ఖిలాఫత్‌ను ఏర్పాటు చేసెను."

*(షహాదుతల్ ఖుర్ఆన్–రూహాని ఖజాయిన్ సంపుటి 6 పుట 353)*

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు ఇట్లనిరి.

"ఖలీఫాను అల్లాహ్ తఆలా నియమించునని గట్టిగా గుర్తుంచు కోగలరు. మానవులందరు కలిసి ఖలీఫాను నియమిస్తారని వాదించేవాడు అసత్యుడు....పవిత్ర ఖుర్ఆన్‌ను శ్రద్ధతో పఠించినచో ఒక్క చోట కూడ

ఖిలాఫత్‌ను ప్రజలకు అంటగట్టిన విషయము కనిపించదు. అన్ని రకాల ఖలీఫాల గురించి అల్లాహ్ తఆలా మేము నిర్ణయిస్తామని తెలిపెను.”

*(కౌన్ హై జో ఖుదాకె కామ్‌కో రోక్ సకె – అన్వారుల్ ఉలూమ్ సంపుటి 2, పుట 11)*

“ప్రవక్తృత్వము తర్వాత అన్నిటికంటే గొప్ప హోదా ఇదే. ప్రభుత్వము మీకు ఒక బిరుదు ప్రసాదించాలని మేము కృషి చేయదలచితిమని ఒకరు తెలిపిరి. ఈ బిరుదు ఒక సాధారణ విషయమని నేను బదులిచ్చితిని. ప్రపంచ చక్రవర్తి హోదాను కూడ నేను ఖిలాఫత్ కంటే తక్కువే అని భావిస్తాను. కావున నేను మీకు ఉపదేశించునదేమనగా తమ వ్యవహారాలలో నిష్టాపరత, మర్యాదను అలవర్చుకొనుము. విమర్శించే మా మిత్రులను కూడ కోల్పోవుటకు నేను సిద్ధముగా లేను. ఎందుకనగా ఖిలాఫత్ పదవి వలన పెద్ద వయస్కులు కూడ నా దృష్టిలో చిన్న పిల్లలే. తన కుమారుడు వృధా అగుటను ఏ తండ్రి ఇష్టపడడు.”

*(అన్వారుల్ ఉలూమ్ సంపుటి 9, పుట 425,426)*

“నిస్సందేహంగా ప్రజలే ఖలీఫాను ఎన్నుకొందురు. కాని ఆ ఎన్నికలను అల్లాహ్ తఆలా తలచిన విధంగా నిర్వహించును. ఎన్నికల ఈ పద్ధతి ద్వారా ప్రవక్తలు, ఖలీఫాలతో ఒక తేడా ఏర్పడును. ఒకరిని అల్లాహ్ తఆలా నేరుగా ఖలీఫాగా ఎన్నుకొని నేను నిన్ను ఖలీఫాగా నియమించుచున్నానని అన్నచో ప్రవక్త, ఖలీఫాలో తేడా వుండదు. అందుకే ప్రవక్త ఎంపికను అల్లాహ్ తఆలా పూర్తిగా తన చేతిలో వుంచుకొనెను. ఖలీఫాను దాసుల ద్వారా ఎన్నుకొనును. కాని తను కోరిన విధంగా దాసులచే ఎన్నిక జరిపించును. అనంతరం అతనికి సహాయ సహాకార మందించునని వాగ్దానము చేయును.”

*(ఖిలాఫత్ అలా మిన్‌హాజిన్నుబువ్వత్ సంపుటి 3 పుట 593)*

“ఖిలాఫత్ ఒక దైవ బహుమానము. దీనిని ఎవరు ఆపలేరు. అది అల్లాహ్ తఆలా కాంతిని స్థాపించుటకు కారణమగును. దానిని

అంతమొందించుటకు ప్రయత్నించువాడు అల్లాహ్ తఆలా కాంతిని అంతమొందించదలచెను. అదొక వాగ్దానము, తప్పక నెరవేర్చబడును. కాని దాని కొనసాగింపు విశ్వాసుల వినమ్రతపై ఆధారపడియున్నది.”

*(ఖిలాఫత్ అలా మిన్‌హాజిన్నుబువ్వత్ సంపుటి 3 పుట 420,421)*

“దైవ సందేశహరుల ఉత్తరాధికారులను తిరస్కరించుట, వారి పట్ల అవహేళన చేయుట ఆషామాషీ విషయము కాదు. ఈ విషయము ఒక విశ్వాసిని దుష్టునిగా మార్చవచ్చును. కావున మీరు మీ నాలుకలు, రచనలను అదుపులో పెట్టుకోకపోవడం సత్ఫలితాలనిచ్చునని మీరు భావించకుము. ఇటువంటి వ్యక్తులను నేను నా జమాఅత్ నుండి బహిష్కరిస్తానని అల్లాహ్ తఆలా స్పష్టము చేసెను. ఫాసిఖ్ అనగా అల్లాహ్ తఆలాతో సంబంధము లేని వ్యక్తి. అల్లాహ్ తఆలా తరపున ఏర్పడిన వ్యవస్థను గౌరవించని వ్యక్తి, ఆ వ్యవస్థపై అనవసరంగా విమర్శలు చేయు వ్యక్తి, మాట్లాడుచున్నప్పుడు జాగ్రత్త పడని వ్యకి విశ్వాసి అయినను తుదకు అవిశ్వాసిగా మారి మరణించునని గట్టిగా గుర్తుంచుకొనుము.”

*(ఖిలాఫత్ అలా మిన్‌హాజిన్నుబువ్వత్ సంపుటి 3 పుట 8,9)*

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహ్ ఇట్లనిరి.

“వర్తమాన ఖలీఫా మొత్తం ప్రపంచానికే ఉపాధ్యాయుడు. ఇది నిజమైనచో! నిశ్చయముగా ఇదే నిజమైనందున ప్రపంచ విద్యావేత్తలు, ప్రపంచ తత్వజ్ఞానులు ఒక విద్యార్థి స్థాయిలోనే అతని ముందు ప్రవేశపెట్టబడుదురు. ఉపాధ్యాయుల స్థాయిలో అతని ముందు రాలేరు.”

*(అల్ ఫజల్ 21 డిసెంబర్ 1966)*

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఆదేశముల ఆధారముగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

“...వ్యక్తిగత విషయములలో వర్తమాన ఖలీఫా ద్వారా తప్పు జరిగే అవకాశమున్నది. కాని జమాఅత్ ఆధ్యాత్మిక, ప్రాపంచిక అభివృద్ధికి

సంబంధించిన విషయములలో అతనిచే తప్పు జరిగినను అల్లాహ్ తఆలా తన జమాఅత్‌నకు అభివృద్ధి అందించును. ఏదేని ఒక విధంగా అతనికి అతని తప్పు గురించి తెలియజేయును. సూఫీల పరిభాషలో దీనిని ఇస్మతె సుగ్రా (చిన్న గౌరవము) అందురు. కాని దైవ సందేశహరులకు ఇస్మతె కుబ్రా (పెద్ద గౌరవము) లభించును. కాని ఖలీఫాలకు ఇస్మతె సుగ్రా లభించును. జమాఅత్‌ను వినాశనము చేయునటువంటి ముఖ్యమైన తప్పు అల్లాహ్ తఆలా వారిచే జరగనివ్వడు. వారి నిర్ణయములలో పాక్షిక పొరపాట్లు సంభవించే అవకాశముండును. కాని అంతిమంగా ఇస్లాంకే విజయము లభించును. దాని వ్యతిరేకులకు పరాజయము ఎదురగును. వారికి ఇస్మతె సుగ్రా లభించినందున వారి ప్రణాళిక ప్రకారమే అల్లాహ్ తఆలా ప్రణాళిక యుండును. మాట్లాడేవారు మాట్లాడతారు, వారి నాలుకలు కదులుతుంటాయి. చేతులు వారివే ఆడుతాయి. మెదడు వారిదే పని చేయును. కాని వాటన్నిటి వెనుక అల్లాహ్ హస్తము పని చేయును. పాక్షిక విషయములలో వారిచే తప్పులు జరిగే అవకాశముండును. కొన్ని సార్లు వారి సలహాదారులు కూడ తప్పుడు సలహాలు ఇస్తారు. కాని మధ్యలో ఎదురయ్యే ఆటంకాలు తొలగిపోయి వారికే విజయము లభించును. కడియములన్నియు కలిసి ఒక గొలుసు అయినప్పుడు అది ఎంతగా సరి అగును, దృఢమగుననగా ఏ శక్తి దానిని విరగ్గొట్టలేదు.”

*(ఖుత్బాతె మస్రూర్ సంపుటి 1 పుట 341-343,*
*తఫ్సీరె కబీర్ సంపుటి 6 పుట 376, 377)*

ఖిలాఫత్ వ్యవస్థ ఈ గొప్ప స్థాయిని దృష్టియందుంచుకొన్నచో ఖిలాఫత్ వ్యవస్థతో హృదయపూర్వకంగా అనుబంధము కలిగివుండుట వర్తమాన ఖలీఫా విధేయత విశ్వాసుల ప్రాథమిక బాధ్యత. ఖలీఫాను నిశ్చయముగా అల్లాహ్ తఆలాయే నియమించునప్పుడు, ఖలీఫాగా చేయబడిన వ్యక్తి ప్రపంచములో అందరికంటే ప్రియుడైన వ్యక్తి అయినప్పుడు, ఈ పవిత్రమైన వ్యక్తిత్వాన్ని మనసా వాచా హృదయ

పూర్వకంగా ప్రేమించుచు, తనను తాను పూర్తిగా అతని మార్గములో త్యాగము చేయవలసిన అవసరమున్నది. అన్నూర్ అధ్యాయములోని ఖిలాఫత్ సూక్తిని చదివినచో ఈ అంశము స్పష్టముగా వెలువడును. ఖిలాఫత్ అంశము కంటే ముందు కూడ ప్రవక్త విధేతయను ప్రస్తావించెను. ఖిలాఫత్ అంశమును ప్రస్తావించిన తర్వాత కూడ ప్రవక్త విధేయత అంశమును ప్రస్తావించెను. ఇదేదో అనుకోకుండా వచ్చిన విషయము కాదు. ఖలీఫా విధేయత వాస్తవానికి ప్రవక్త విధేయత అనే గొప్ప విషయము ఇందులో గలదు. ప్రవక్త విధేయత ఫలితముగా ఖలీఫా విధేయత కూడ తప్పక వహించవలెను. ఎంతటి విశ్వసనీయత, కృషితో ప్రవక్త విధేయత వహింతురో అదే విధంగా ఖలీఫా విధేయత కూడా వహించవలెను.

వర్తమాన ఖలీఫాతో హృదయపూర్వకంగా సంబంధము కలిగి వుండవలసిన అవసరమును మన ప్రియతమ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గట్టిగా సూచించిన ఒక హదీసును సదా గుర్తుంచుకోవలసిన అవసరమున్నది. అందులో వారిట్లనిరి.

’’فَاِنْ رَاَیْتَ یَوْمَئِذٍ خَلِیْفَةَ اللّٰهِ فِي الْاَرْضِ فَالْزِمْهُ وَاِنْ
نُهِكَ جِسْمُكَ وَاُخِذَ مَالُكَ۔‘‘

అనగా అల్లాహ్ ఖలీఫా భూమండలంపై యున్నప్పుడు మీ శరీరము ముక్కలు ముక్కలు చేయబడినను, మీ ధనము దోచుకున్నను అతణ్ణి అనుసరించండి.

*(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ హదీస్ నం. 22333)*

ప్రపంచములో ఖిలాఫత్ అన్నిటికంటే గొప్ప విలువైన నిధి అని ఈ హదీసుతో స్పష్టంగా తెలుస్తున్నది. ప్రాణము, ధనము కంటే ఇది ఎక్కువ ప్రియమైనది. అల్లాహ్ తఆలా ఈ ధనమును ఏ జమాఅత్‌నకు అందించునో ఆ జమాఅత్‌తో కలిసియుండుట, ప్రతి స్థితిలో దానిని అనుసరించుటలోనే జీవితము మనుగడ సాగించునని గుర్తుంచుకోగలరు.

# ఖిలాఫత్ శుభములు

- ధర్మ స్థిరత్వము
- శాంతి స్థాపన
- నిజమైన రీతిలో దైవారాధన
- స్వచ్ఛమైన దైవ ఏకత్వ స్థాపన
- ప్రజా సేవ
- ఇస్లాం ప్రచారము
- అభివృద్ధి
- సమగ్ర ఐక్యత
- ఆకాశ సహాయ సహకారాలు
- విశ్వాసుల జమాఅత్‌నకు హృదయపూర్వకంగా దుఆలు చేయు ఒక ఉనికి లభించుట
- ఆధ్యాత్మిక జీవిత మనుగడ

పవిత్ర ఖుర్ఆన్‌లో అనేక చోట్ల ఖిలాఫత్ శుభముల ప్రస్తావన గలదు. అన్నూర్ అధ్యాయములోని 56వ సూక్తిలో చాలా సంక్షిప్తంగా ఇట్లు ప్రస్తావన గలదు. ఖిలాఫత్ గొప్ప శుభములలో ఒకటి ధర్మమునకు స్థిరత్వము కలుగును, విశ్వాసుల భయ స్థితి శాంతియుతంగా మారును. దైవారాధన, స్వచ్ఛమైన దైవ ఏకత్వ పునాదులు ధృఢమగును. ధర్మమునకు చెందిన ప్రతి విభాగములో నూతనోత్తేజం ఏర్పడును. అభివృద్ధికి క్రొత్త మార్గములు తెరుచుకొనును. ఆకాశ నాయకత్వము ఆయా మార్గములపై విశ్వాసులను నడిపించుచు జీవిత ముఖ్యోద్ధేశమును పొందుటకు

అహర్నిషలు కృషి చేయును. మార్గములో ఎదురగుచున్న అన్ని ఆటంకాలను తొలగించుటకు ఉపాయములు సూచించును. ప్రతి బాధ, ఇబ్బందిని దూరము చేయును. అన్నిటికంటే ముఖ్యముగా జాతి ఐక్యతను స్థాపించుటకు, అందరిని ఒకే తాటిపై నడిపించుటకు అనుక్షణం ప్రయత్నించును. అల్లాహ్ తఆలా ఆరాధన, అతని గుణములను అలవర్చుకొనుటకు ఒక ఆదర్శంగా నిలుచును. తద్వారా ఖలీఫా సూచనలు, ఆదేశాలు, ఉపదేశముల ద్వారా విశ్వాసులు ముందుకు వెళ్ళుటకు ప్రయత్నింతురు. ఈ ఆకాశ నాయకత్వము విశ్వాసులకు సత్కర్మలు, పుణ్యముల ప్రమాణములు, పుణ్యములు చేయుటకు అనుకూలమైన సమయమును సూచించును. తద్వారా నిష్టాపరత పంటలు కలకల లాడును. అల్లాహ్ తఆలా అబీష్టమును అర్థము చేసుకొని అల్లాహ్ తఆలా నియమించిన ఖలీఫా విశ్వాసులను అల్లాహ్ తఆలా పిలుపును ఆచరించేటట్లు సిద్ధము చేయును.

ప్రాపంచికపరంగా ఈ దైవ వ్యవస్థ ప్రజా సేవా కార్యక్రమాల వైపు సూచించుచుండును. ఇంతేగాక దీనిని అమలు చేయుటకు అధికారికంగా ఒక సంస్థను ఏర్పాటు చేయును. తద్వారా ఆ సంస్థ ప్రజా సేవ కార్యక్రమాలు, మానవుల హక్కుల పరిరక్షణ వైపు సదా దృష్టి సారించును.

ఈ ఆకాశ నాయకత్వము చాలా విచిత్రమైనది. దీని విశిష్టతలు, లాభములు, శుభములను గణించలేము. ఎందుకనగా ఒక ఖలీఫా హృదయము మానవజాతి పట్ల ప్రేమతో నిండియుండును. తన అనుచరులతో అతనికి గల ఆప్యాయతను ప్రపంచములోని ఇతర బంధముతో పోల్చుట అవివేకమగును. దయామయులైన తల్లిదండ్రుల కంటే అధిక ప్రేమ కలిగి వున్నందున తన అనుచరుల బాధల వలన అతను మనోవేదనకు గురగును. ప్రజలు నిద్రించుచుండగా అతను వారి ప్రగతి కొరకు ప్రణాళికలు రూపొందించు చుండును. ఆయా ప్రణాళికల

అమలు కొరకు దుఆలు చేయుచుండును. అతని దుఆలే వినమ్రుల బాధలను దూరము చేయును. అందరికి చెందునటువంటి దయాగుణము వలన ప్రతి రోజు ఒక ఖలీఫా ప్రపంచ స్థితిగతులన్నిటిని ఆలోచించుచు ఆందోళనకు గురగును. ప్రతి ఒక్కరు సన్మార్గము, సఫలము పొందాలని ఆశించును. అతనితో అనేక శుభములు ముడిపడివుండును. వాటిచే అనేకులు ఆనందము పొందెదరు. ఈ శుభములు ప్రవక్త శుభముల ఫలితములే. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, మహా గొప్ప ఖలీఫాల ఉపదేశముల ఆధారంగా ఖిలాఫత్ శుభములను ఈ క్రింది వరుసలలో ప్రస్తావించుచున్నాము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

“మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తర్వాత ఒక ప్రమాదకర పరిస్థితి ఏర్పడెను. అరబ్‌లోని అనేక వర్గములు ధర్మమును వీడిరి. కొందరు జకాత్ చెల్లించుటకు నిరాకరించిరి. చాలా మంది అసత్య ప్రవక్తలు నిలిచిరి. ఒక ధైర్యవంతుడైన, స్థిరత్వము గల, గట్టి విశ్వాసి, సాహసవీరుడు, ధైర్యశాలి అయిన ఖలీఫా అవసరమున్నప్పుడు హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్‌హు నియమించబడిరి. వారు ఖలీఫా కాగానే చాలా ఇబ్బందులను ఎదుర్కొనిరి.

హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్‌హా ఈ విషయములను ఇట్లు వెల్లడించిరి. అనేక కుట్రలు, గ్రామీణుల తిరుగుబాటు, అసత్య ప్రవక్తల ప్రకటనల వలన నా తండ్రి ఖలీఫాగా నియమించబడినప్పుడు అతనిపై పడిన దుఃఖములు, కష్టములు, ఆపదలు ఒక పర్వతముపై పడినచో అది తునాతునకలై నేలమట్టం అయిపోయేది. కాని అల్లాహ్ తఆలా ప్రకృతి చట్టము ప్రకారము ఒక వ్యక్తి ప్రవక్త తర్వాత ఖలీఫాగా నియమించబడినప్పుడు ధైర్యము, సాహసము, స్థిరత్వము, వివేకము, హృదయము గట్టిపడుటకు అతనిలో స్ఫూర్తి నింపబడును... ఇదే స్ఫూర్తి శాసనపరంగా కాక ప్రకృతి చట్టము ప్రకారము హజ్రత్ అబూబకర్

రజియల్లాహు అన్‌హు హృదయములో అవతరించెను.”

*(తుహ్ఫా గోల్డవియ– రూహానీ ఖజాయిన్ సంపుటి 17 పుట 185,186)*

“ఒక ప్రవక్త లేదా మహానులు మృతి చెందినప్పుడు ప్రపంచములో భూకంపము ఏర్పడును. అదొక భయానక సమయము. కాని అల్లాహ్ తఆలా ఒక ఖలీఫా ద్వారా ఆ భయస్థితిని దూరము చేయును. అనగా ఆయా విషయ సంస్కరణ, స్థిరత్వము సరికొత్తగా ఆ ఖలీఫా ద్వారా ఏర్పడును.”

*(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 384)*

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లనిరి.

“దైవదూతల నుండి లబ్ది పొందుటకు గల ఒక పద్ధతి ఏమనగా అల్లాహ్ తఆలా స్థాపించిన ఖలీఫాలతో స్వచ్ఛమైన సంబంధము కలిగివుండి, వారి విధేయత వహించుట....అల్లాహ్ తఆలా తరపున మీకు క్రొత్త హృదయములు లభించును. వాటికి శాంతి కలిగించబడును. దేవదూతలు వాటిని ఎత్తుకొనును...ఖలీఫాలతో అనుబంధము ఏర్పడినందున మీలో ఒక గొప్ప మార్పు ఏర్పడును. మీకు గొప్ప ధైర్య సాహసములు లభించును. మీ విశ్వాసము, నమ్మకము రెట్టింపగును. దేవదూతలు మీ సహాయమునకు నిలబడుదురు. మీ హృదయములో స్థిరత్వము, త్యాగస్ఫూర్తిని పూరించుచుండును. కావున నిజమైన ఖలీఫాలతో అనుబంధము వలన దేవదూతలతో అనుబంధము ఏర్పడును. మానవుడు దైవ కాంతులతో ప్రకాశించును.”

*(ఖిలాఫత్ ఆలా మిన్‌హాజిన్నుబువ్వత్ సంపుటి 4 పుట 392)*

“మీకు అల్లాహ్ తఆలా ఖిలాపత్ వరమును ప్రసాదించెను. ఇతరులు (అనగా అహ్మదియేతర ముస్లిములు) దీనిని పొందలేదు. ఈ ఖిలాఫత్ కొద్ది మంది అహ్మదీయులను కూడ ఏకము చేసి వ్యక్తిగతంగా అందలేని ఒక గొప్ప శక్తిని ప్రసాదించెను. సాధారణంగా అన్ని జమాఅత్‌ల

లో కూడ బలహీనులు వుంటారు. భారమునంత ఒంటరిగా ఎత్తుకునే బలవంతులు కూడ వుంటారు. కాని సభ్యులందరిని ఒకే తాటికి తీసుకొని రావడం కేంద్రము ద్వారా మాత్రమే సాధ్యమగును. కేంద్ర లాభమేమనగా అది బలహీనుడిని క్రింద పడనివ్వదు. ఇతరులు అవహేళనకు గురయ్యే విధంగా బలవంతుణ్ణి ముందుకు వెళ్లనివ్వదు. కేంద్రము లేనిచో బలహీనుడు పడిపోవును. కేంద్రము లేనిచో బలవంతుడు ఎంత ముందుకెళ్లిపోవుననగా ఇతరులు అతణ్ణి ఆకాశమున తమను భూమిపై వున్నట్లు, అతనికి మాకు పోలిక ఎలా సాధ్యమగునని భావింతురు. ఇస్లామీ వ్యవస్థలో చేరిన తర్వాత వారెంతగా సమానమైపోతారనగా ధనికుల, బీదలలో ఒక్కో సారి ఎలాంటి వ్యత్యాసముండదు."

*(ఖిలాఫత్ ఆలా మిన్‌హాజిన్నుబువ్వత్ సంపుటి 4 పుట 358,359)*

"ఖిలాఫత్ వ్యవస్థ శుభము వల్లనే వివిధ భాషలలో పవిత్ర ఖుర్ఆన్ అనువాదము ముద్రించు అనుగ్రహము జమాఅత్‌నకు లభించినది. లేనిచో ఈ అనువాదములలో ఒక్క అనువాదము కూడ ముద్రించు స్థోమతి కలిగిన ఒక్క ధనికుడు కూడ జమాఅత్‌లో లేడు. ఇదే విధంగా వ్యక్తిగతంగా ఏదో ఒక భాషలో పవిత్ర ఖుర్ఆన్ అనువాదము ముద్రించు పలుకుబడి గల వ్యక్తి ఒక్కరు కూడ లేరు. కాని మనము ఐక్యతతో ఇప్పటి వరకు ఆంగ్లము, డచ్, రూసీ, స్పేనిష్, పుర్తుగేజి, ఇటాలియన్, జర్మన్, ఫ్రాన్సీసి భాషలలో పవిత్ర ఖుర్ఆన్ అనువాదము ప్రచురించినాము....ప్రతి ముఖ్యమైన భాషలో పవిత్ర ఖుర్ఆన్ అనువాదము ప్రచురించుటకు మేము సంకల్పించినాము. తద్వారా ఏ భాష తెలిసిన వ్యక్తి కూడ దీనితో లబ్ధి పొందకుండా మిగలకూడదు."

*(ఖిలాఫత్ అలా మిన్హాజిన్నుబవ్వత్ సంపుటి 3 పుట 569)*

ఇక్కడ స్పష్టము చేయదలచిన విషయమేమనగా అల్లాహ్ తఆలా కృపానుసారము అహ్మదియ్య జమాఅత్ ఆధ్వర్యములో ఇప్పటి వరకు 75 భాషలలో పవిత్ర ఖుర్ఆన్ అనువాదము ప్రచురించనైనది. 2015వ

సంవత్సరంలో సిన్హాలి, బర్మీ భాషలలో పవిత్ర ఖుర్‌ఆన్ సంపూర్ణ అనువాదము ముద్రించబడెను.

*(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 25 సెప్టెంబర్ -01 అక్టోబర్ 2015)*

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"ద్వితీయ శక్తి అల్లాహ్ తఆలా తరపున ఒక గొప్ప వరము. జాతిని ఐక్యముగా యుంచుట, విభేదమును రక్షించుటయే దీని ఉద్దేశము. ఈ హారములో వజ్రముల వలె జమాఅత్ ఒదిగినది. వజ్రములు చిందర వందరగా యున్నచో సురక్షితంగా వుండలేవు, అందముగా కూడ కనిపించవు. ద్వితీయ శక్తి లేనిచో సత్యమైన ధర్మము ఎన్నడు అభివృద్ధి చెందకపోవును. కావున ఈ శక్తి పట్ల సంపూర్ణ వినమ్రత, ప్రేమాను రాగము, విశ్వసనీయత, విశ్వాసము కలిగి వుండండి. ఖిలాఫత్ విధేయత భావనను శాశ్వతంగా కలిగివుండండి. దీనితో పోల్చుకున్నప్పుడు ఇతర బంధములన్నియు బలహీనమయ్యే విధంగా దీనిని ప్రేమించండి. ఇమామ్‌తో సత్సంబంధము కలిగివుండుటలోనే శుభములన్నియు గలవు. అన్ని రకాల మోసములు, ఆపదల నుండి దూరముండుటకు అతడే రక్షణగా యుండును."

*(మష్అలె రాహ్ సంపుటి 5 మొదటి భాగము, పుట 4,5, మత్బూఅ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య భారత్ మే 2007)*

"ద్వితీయ శక్తి అనబడు ఈ ఖిలాఫత్ వ్యవస్థ కొనసాగును. ఇన్‌షాఅల్లాహ్. అప్పటి ఖిలాఫత్ 30 సంవత్సరములే యున్నదని భావించినచో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీఫాలతో దీనికి ఎలాంటి సంబంధము లేదు. ఎందుకనగా ఆ 30 సంవత్సరముల కాలము వారి సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారమే యుండెను. ఈ శాశ్వత కాలము కూడ వారి సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారమే ఏర్పడినది. ప్రళయ దినము ఏమేమి జరుగునో అల్లాహ్

తఆలాకే తెలుసు. కాని ఈ ఖిలాఫత్ కాలము మీ తర్వాత తరతరాలుగా అనగా అనన్య తరాల వరకు కొనసాగునని నేను మీకు తెలుపుచున్నాను. ఇన్‌షాఅల్లాహు తఆలా. కాని మీలో పుణ్యము, ధర్మబద్ధత యుండట ఇందుకు తప్పనిసరి.”

*(ఖుత్బా జుమా 27 మే 2005, అఖ్బారె బదర్ ఖిలాఫతె అహ్మదియ్యా సద్ సాల జూబ్లీ నం.2008 పుట 17,18)*

“అహ్మదియ్యా జమాఅత్ భయానక స్థితులను అల్లాహ్ తఆలా ఎల్లప్పుడు శాంతిగా మార్చెను. ఆయా ఆపదలలో (సత్య ధర్మమునకు) గతము కంటే ఎక్కువ శక్తి, సామర్థ్యము ప్రసాదించెను. గతములో ఆకాశ నేత్రము ఈ దృశ్యమును ఎలా తిలకించెనో నేడు కూడ ప్రపంచము తిలకించుచున్నది. దైవ సహాయము పొందిన ఖిలాఫత్ వ్యవస్థ ఆధ్వర్యములో ఏర్పడిన జమాఅత్‌ను అంతము చేయాలనే సంకల్పముతో ఎగిసిపడిన అగ్ని జ్వాలలు జమాఅత్‌నకు ఎలాంటి నష్టము కలిగించలేవు. వారి కుట్రల ధూళిని వారిపైనే తిరిగి వేయును. ఆ అగ్నిలోనే వారి అడియాశలు దహనమగును. వారి కంటే ముందున్న వారు కూడ ఈ అడియాశలను తమ యదలో పెట్టుకొని మట్టి దిబ్బల క్రింద నలిగి పోయారు. వీరు కూడ నలిగిపోతారు. కాని అహ్మదియ్యత్ ప్రగతిని ఎన్నడు ఒక్క క్షణం కొరకు కూడ నివారించలేరు. అల్లాహ్ తఆలా ప్రతి సారి వారిని ఓడించి అహ్మదియ్యత్ వెనుక సంపూర్ణ జీవనుడు, స్వయంభువు అయిన నేనున్నానని ప్రపంచానికి చూపెను.

ఈ సహాయ సహకారమును ప్రస్తావించుచు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

“ప్రపంచము నన్ను గుర్తించలేదు. కాని నన్ను పంపినవాడు నన్ను గుర్తించును. నా వినాశనము కోరుట వీరి తప్పిదమే కాక వీరి దురదృష్టము. నేను సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తఆలా స్వహస్తాలతో నాటిన వృక్షమును. ...ఓ ప్రజలారా! చివరి వరకు నాకు సహకరించే హస్తము నాకు

తోడుండునని జ్ఞాపకముంచుకోగలరు."

*(జమీమా తుహ్ఫా గోల్డవియా-రూహాని ఖజాయిన్ సంపుటి 17 పుట 49,50)*

"ప్రపంచములోని కొన్ని ప్రాంతాలలో వ్యాపించకుండా జమాఅత్ ను వ్యతిరేకులు నివారించుటకు ప్రయత్నించిరి. కాని అల్లాహ్ తఆలా మసీహ్ మౌవూద్ కుమారుని ద్వారా ఇస్లాం ధర్మము, తన మహ్దీ ఉపదేశములను ప్రపంచ నలుమూలల వరకు వ్యాపింపజేయుటకు తహ్రీకె జదీద్ రూపంలో ప్రారంభించిన అద్భుత ప్రణాళికకు చెందిన ఒక ఆసక్తికర శుభమును మనకు నేడు ఎమ్.టి.ఏ రూపంలో అల్లాహ్ తఆలా అందించెను. ఈ వరమును అల్లాహ్ తఆలా ప్రసాదించి వర్తమాన ఖలీఫా సందేశమును ప్రపంచమంతటా వ్యాపింప జేసెను."

*(సోవనీర్ ఖిలాఫతె అహ్మదియ్య సద్ సాల జూబ్లి నం. 2008, తహ్రీకె జదీద్ అన్జుమన్ అహ్మదియ్య పాకిస్తాన్ పుట XV)*

"అల్లాహ్ తఆలా కృపానుసారము నేడు జమాఅత్ – ఖలీఫా మధ్య దైవ ప్రీతి నిమిత్తమెన్నడు అంతము కాని ప్రేమ బంధము ఏర్పడినది. అహ్మదీ స్త్రీ పురుషులు, పిల్లలు యువకులందరు వర్తమాన ఖలీఫాకు చాలా సమీపమునకు చేరినారు. ఇది అల్లాహ్ తఆలా కరుణించనిదే సాధ్యమయ్యేది కాదు.

ఖిలాఫత్ ప్రేమికులు, ఆశావాహులు వ్యాపించి యున్నారు. ఖిలాఫత్ రూపంలో లభించిన అల్లాహ్ సూత్రమును పట్టుకొని ప్రపంచ నలుమూలలలో శాంతి, ప్రేమతో కూడిన అందమైన ఇస్లాం బోధన పతాకమును ఎగురవేయుచున్నారు. ఖిలాఫత్ శుభముతో అల్లాహ్ తఆలా అహ్మదియ్య జమాఅత్‌ను ఒకే హస్తమున ఏకము చేసెను. వారిని ఖిలాఫత్ శుభకరమైన హారములో పొదిగెను. ప్రపంచములోని ఆధునిక పరికరాలన్నిటిని వినియోగించుచు కుల మతాలకతీతంగా అందరికి సత్య ధర్మ సందేశము అందించుచున్న దైవామోదిత జమాఅత్ ఇదొక్కటే.

ఖిలాఫత్ ప్రేమికుల ఈ సమూహము సత్య ధర్మ ప్రచారములో లీనమై యున్నది.

ఉదయించే ప్రతి రోజు అహ్మదియ్యత్ అనగా నిజమైన ఇస్లాం ప్రగతి, విజయముల శుభవార్తతో వచ్చుచున్నది. దీనినే ధర్మ వైభవమని అందురు. ఖిలాఫత్ ఏర్పాటు, భయస్థితిని శాంతియుతంగా మార్చుట, ధర్మ వైభవ వాగ్దానము అల్లాహ్ తఆలా విశ్వాసులతో చేసెను. తమ భావితరాలను రక్షించుకొనుటకు ఖిలాఫత్ వ్యవస్థను అనుసరించండి. సదా ఖిలాఫత్‌తో సత్సబంధము కలిగి వుండండి. తమ సంతానమునకు కూడ ఇదే బోధించండి. తమ దుఆలు, వినమ్రత, విధేయతతో వర్తమాన ఖలీఫాకు సహాయకులుగా మారండి. అల్లాహ్ తఆలా తామందరిని ఇందుకు అనుగ్రహించుగాక! ఆమీన్"

*(సోవనీర్ ఖిలాఫతె అహ్మదియ్య సద్ సాల జూబ్లి నం. 2008, తహ్‌రీకె జదీద్ అన్జుమన్ అహ్మదియ్య పాకిస్తాన్ పుట XV)*

"ఖలీఫాను అల్లాహ్ తఆలా స్వయంగా నియమిస్తాడని మా విశ్వాసము. అతడి ఎన్నికలో ఎలాంటి లోపముండదు. ఈ చొక్కా అల్లాహ్ ఎవరికి తొడుగునో అతని నుండి ఆ చొక్కాను తొలగించు లేదా లాక్కొను అర్హత మరెవరికి లేదు. అతడు తన బలహీన దాసున్ని ఎన్నుకొనును. కొన్ని సార్లు ప్రజలు అతణ్ణి అల్పునిగా భావింతురు. కాని అల్లాహ్ తఆలా అతణ్ణి ఎన్నుకొని అతనిపై తన వైభవ, గొప్ప ప్రకాశము వేయును. తద్వారా అతని ఉనికి ప్రపంచము నుండి మాయమై అల్లాహ్ తఆలా శక్తులలో అదృశ్యమగును. అప్పుడు అల్లాహ్ తఆలా అతణ్ణి ఎత్తుకొని తన వద్ద స్థానమిచ్చును. తన సహాయ సహకారము సదా అతనికి అందించును. అతని హృదయములో తమ జమాఅత్ బాధను ఎలా పుట్టించుననగా అతడు ఆ బాధను తన బాధ కంటే ఎక్కువ భావించును. ఇలా తన బాధను భావించువాడు, తన కొరకు అల్లాహ్ తఆలా ఆస్థానములో దుఆలు చేయువాడు, తన సానుభూతి పరుడొకడు వున్నట్లు జమాఅత్‌లోని ప్రతి

వ్యక్తి భావించును.”

*(దిన పత్రిక అల్ ఫజల్ 30 మే 2003 పుట 2, అఖ్బారె బదర్ ఖిలాఫతె అహ్మదియ్య సద్‌సాల జూబ్లీ సంచిక 2008 పుట 17)*

“....ఖిలాఫత్ పట్ల జమాఅత్ సభ్యుల సంబంధము, జమాఅత్ సభ్యుల పట్ల వర్తమాన ఖలీఫా సంబంధము ప్రాపంచికుల ఊహకందని విషయము. దీనిని వారు స్వప్నములో కూడ ఊహించలేరు.

ఒకే ఉనికికి రెండు నామములని హజ్రత్ ఖలీఫతుల్ మసీహి స్సాలిస్ రహిమహుల్లాహు తఆలా చాలా మంచిగా వ్యాఖ్యానించిరి. ఏది ఏమైనప్పటికి జమాఅత్ – ఖిలాఫత్ పరస్పర సంబంధము ఈ బహిరంగసభల సందర్భమున చాలా స్పష్టంగా కనిపించును. అల్‌హందులిల్లాహ్. అల్లాహ్ తఆలా కృపానుసారము అహ్మదియ్య జమాఅత్ కెనడా కూడ ఈ వినమ్రత, విశ్వసనీయతలో చాలా ముందున్నదని నాకు ఎంతో ఆనందము కలుగుతున్నది. అల్లాహ్ తఆలా ఈ సంబంధమును మరింత పెంచును గాక! వాస్తవానికిది తాత్కాలిక ఉద్రేకము, ఉత్సాహము కాకూడదు. మీరు ఎల్లప్పుడు వినమ్రత, విశ్వసనీయతను ప్రదర్శించారు. 27 మే తేదీన నేను ఖిలాఫత్ గురించి ఖుత్బా ఇచ్చినప్పుడు జమాఅత్ పరంగాను, వివిధ ప్రాంతముల నుండి వ్యక్తిగతంగాను అందరి కంటే ముందు అందరి కంటే ఎక్కువ విశ్వసనీయత, విధేయత ఉత్తరములు నాకు కెనడా నుండే అందినవి. ఈ ప్రేమానురాగ, విశ్వసనీయత సంబంధము ప్రదర్శన, దావాలు తాత్కాలికం కాకుండా సదా కొనసాగుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించు గాక! మీ తరాలలో కూడ ఎల్లప్పుడు కొనసాగును గాక!!!

*(ఖుత్బాతె మస్రూర్ సంపుటి 3 పుట 388-389 ముద్రణ ఖాదియాన్ 2005)*

నైజేరియా జమాఅత్ గురించి ఖిలాఫత్ శుభముల ప్రస్తావనలో భాగంగా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్

ఇట్లనిరి.

"ఖిలాఫత్ శుభములను ప్రత్యక్షంగా నైజేరియా జమాఅత్ దర్శించినది. కావున మీరు ఈ వరమును చాలా ఎక్కువ గౌరవించవలెను. మీకు అవగతమైన మరో విషయమేమనగా మస్‌జిదులతో సహా ఖిలాఫత్ నుండి విడిపోయిన వ్యక్తుల పరిస్థితి నేడు ఎలా యున్నది? శూన్యం! కాని ఖిలాఫత్ వరముతో ముడిపడివున్న వారికి, తమ బైఅత్ ప్రతిజ్ఞను నిర్వర్తించుటకు ప్రయత్నించిన వారికి అల్లాహ్ తఆలా అనన్య వరములను ప్రసాదించెను.

ఖిలాఫత్ వల్లనే శుభము కలుగునని నేడు వేలాది సంఖ్యలో మీరిక్కడ సమావేశమగుట ద్వారా నిరూపితమైనది. తమ బాధ్యతలను సదా తప్పక గుర్తుంచుకోండి. ఇందుకు అల్లాహ్ తఆలా తామందరిని అనుగ్రహించు గాక! తద్వారా ఈ వరము నుండి ప్రయోజనము పొందండి. ఆమీన్."

*(తఅస్సురాత్ ఖిలాఫతె అహ్మదియ్యా*
*సద్ సాల జూబ్లి 2008 పుట 76,77)*

హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా పశ్చిమ ఆఫ్రీకా పర్యటనను విజయవంతముగా ముగించుకొని తిరిగి వచ్చిన తర్వాత 2008 మే నెల 1వ తేదీన లజ్న ఇమాఇల్లాహ్ ఇంగ్లాండ్ నిర్వహించిన స్వాగత వేడుకలో హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మవూద్ అలైహిస్సలాం రచన రిసాలా అల్‌వసియ్యత్ ఆధారంగా ఇట్లనిరి.

"హజ్రత్ అఖ్దస్ మసీహ్ మవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఒక పంక్తిని ప్రవేశపెట్టుతాను. ఇప్పుడు నీ మరణ సమయము ఆసన్నమైనది. కావున ఒక ఖబ్రస్తాన్ (స్మశానవాటిక) సిద్ధము చేయుము. అందులో గొప్ప ప్రామాణికులు, త్యాగములు సమర్పించువారు సమాధి చేయబడుదురని అల్లాహ్ తఆలా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మవూద్

అలైహిస్సలాంనకు తెలిపినప్పుడు వారొక పుస్తకము "రిసలా అల్ వసియ్యత్" నామముతో రచించిరి. ఇందులో వారిట్లు తెలిపిరి.

"వ్యతిరేకుల రెండు ఆనందములను పటాపంచలు చేయుటకు అల్లాహ్ తఆలా రెండు శక్తులను ప్రదర్శించుట అల్లాహ్ తఆలా ప్రాచీన ఆనవాయితి. అతడు తన ప్రాచీన పద్ధతిని ఇప్పుడు వీడుట అసంభవం. కనుక నేను మీకు తెలిపిన విషయము వలన దుఃఖించకుము. మీ మనసులు గాయపడకూడదు. ఎందుకనగా మీరు ద్వితీయ శక్తిని కూడ చూచుట తప్పనిసరి. దాని రాకతో మీకు మేలు కలుగును. ఎందుకనగా అది శాశ్వతమైనది. ప్రళయ దినము వరకు ఆ పరంపర కొనసాగును. నేను వెళ్ళి పోనిదే అది రాదు. నేను వెళ్లిపోయిన తర్వాత అల్లాహ్ తఆలా దానిని మీ కొరకు పంపును. అది ఎల్లప్పుడు మీకు అండగా వుండును."

*(రిసాలా అల్ వసియ్యత్, రూహాని ఖజాయిన్ సంపుటి 20 పుట 305)*

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ ఆదేశము, శుభవార్తను మనము గత వంద సంవత్సరముల నుండి ఎల్లప్పుడు నిజమైనట్లు గతములో చూచినాము, ఇప్పటికి చూస్తున్నాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అస్తమించిన తర్వాత ఇప్పుడు జమాఅత్ కొన్ని రోజులలోనే తన ఉనికి కోల్పోవునని మొదటి ఖిలాఫత్ సందర్భమున కొందరు భావించిరి. అనంతరం ద్వితీయ ఖిలాఫత్‌లో అంతర్గత కుట్రలు కూడ తలెత్తినవి. ఖిలాఫత్ తిరస్కృతులను పైఘామి పేరుతో, లాహోరి లేదా ఘైర్‌ముబాయీన్ అని కూడ పిలుస్తారు. ఇకముందు అన్జుమన్ మాత్రమే అధికారమునకు మూలము, జమాఅత్ వ్యవస్థను నడిపించుటకు ఖిలాఫత్ అవసరము ఏమాత్రం లేదని వారు చాలా ప్రయత్నించిరి. అప్పుడు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు వయసు 24 సం॥లు మాత్రమే యుండెను. ఇస్లాం, అహ్మదియ్యత్, జమాఅత్ వ్యవస్థలో మూలస్థంబాలుగా భావించబడే పెద్ద పెద్ద విద్యావంతులు, ఉలమాలు, ధార్మిక అవగాహన కలిగిన వారు వేరే కుంపటి పెట్టుకొనిరి. కొందరు

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు తఆలా అన్‌హునకు వెన్నంట వుండిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు తఆలా అన్‌హు 52 సంవత్సరముల ఖిలాఫత్ కాలములోని ప్రతి రోజు ప్రగతిలో ఒక క్రొత్త లక్ష్యమును చేధించినట్లు మనము చూచినాము. వారి హయాంలో ఆఫ్రికాలో సమాచార కేంద్రములు స్థాపించబడెను. ఖిలాఫత్ పీఠాన్ని అధీష్టించిన 10 సంIIల తర్వాత ఇక్కడ లండన్‌లో ఈ మస్జిద్‌నకు శంకుస్థాపన చేసిరి.

అనంతరం తృతీయ ఖిలాఫత్ కాలము వచ్చెను. ఇందులో కూడ ప్రత్యేకంగా ఆఫ్రికా దేశాలలో, ఇలాగే ఒకప్పుడు ఇంగ్లాండ్ పాలిత ప్రాంతాలైన ఆఫ్రికా దేశాలలో ప్రత్యేకంగా అహ్మదియ్యత్ బాగా వ్యాపించడమే కాక చాలా వరకు స్థిరత్వముతో కొనసాగుచున్నది.

తదుపరి చతుర్ధ ఖిలాఫత్ హయాంలో ప్రగతి విషయములో ఒక క్రొత్త కోణమును మనము చూచితిమి. ఆఫ్రికాలో కూడ, ఐరోపాలో కూడ, ఆసియాలో కూడ ఎమ్.టి.ఏ.తో మాత్రమే ప్రపంచ నలుమూలల వరకు జమాఅత్ సందేశము అందినది.

ద్వితీయ శక్తి రాక అనివార్యము. ఎందుకనగా అది శాశ్వతమైనది, ఎల్లప్పుడు కొనసాగునట్టిదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి. వాస్తవానికి ప్రగతి లక్ష్యములను చేధించుచున్న విషయములే శాశ్వతంగా యుంటాయి. అందుకు ఈ ప్రగతే ప్రామాణికం. ఖిలాఫత్ నాయకత్వములో జమాఅత్ అల్లాహ్ తఆలా కృపానుసారము వరుసగా ప్రగతి చెందినది. ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహు తఆలా అస్తమించిన తర్వాత అల్లాహ్ తఆలా నన్ను ఈ పదవికి ఎన్నుకున్నప్పుడు ఈ జమాఅత్ ఎలా నడుచునని నేను ఆందోళనకు లోనైతిని. కాని ప్రతి దానిని అల్లాహ్ తఆలా స్వయంగా నడిపించెను. అన్ని రకాలుగా ఆసరానిచ్చెను. ఇది అల్లాహ్ తఆలా వాగ్దాన మైనందున ఎంత వేగముతో ప్రగతి జరుగుచుండెనో అంతే వేగంగా ఇది ముందుకెళ్లినది, ముందడుగు వేయుచున్నది. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తఆలా ఇట్లు వాగ్దానము చేసెను.

“నేను నీ జమాఅత్‌ను భూ అంచుల వరకు వ్యాపింపజేయుదును.” అల్లాహ్ తఆలా కృపానుసారము భూ అంచుల వరకు చేరుచున్నది. ప్రజలు తండోపతండాలుగా ఇందులో ప్రవేశించుచున్నారు. దీని సారాంశమేమనగా అల్లాహ్ తఆలా తన ప్రియుల గౌరవమును నిలబెట్టును. యదార్థానికి ఇవి అల్లాహ్ తఆలా పనులే. వాటిని అల్లాహ్ తఆలా కొందరు వ్యక్తులచే చేయించును. తన ప్రియులైన, చిరంజీవులైన ప్రవక్తలను అల్లాహ్ తఆలా ఈ ప్రపంచమునకు పంపి వారిచే ప్రపంచములో తన బోధన, వ్యవస్థను ఏర్పాటు చేయదలచెను. ప్రవక్తల తర్వాత వారి విశ్వాసుల ద్వారా, ఖిలాఫత్ ద్వారా ఆ వ్యవస్థ కొనసాగును. తద్వారా అభివృద్ధి చెందును.”

*(తఅస్సురాత్ ఖిలాఫతె అహ్మదియ్య సద్ సాల జూబ్లి 2008 పుట 89-91)*

జమాఅత్ సభ్యులకు శుభవార్త నిచ్చుచు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

“ఐదవ ఖిలాఫత్ హయాంలో మనము ఖిలాఫత్ నూతన శతాబ్దములో ప్రవేశించుచున్నాము. ఈ కాలము అహ్మదియ్య జమాఅత్ ప్రగతి, విజయముల కాలమగును. ఇన్‌షాఅల్లాహ్. అల్లాహ్ తఆలా సహాయ, సహకారాల ద్వారములు ఎలా తెరుచుకున్నవో, తెరుచుకుంటున్నవనగా రాబోవు ప్రతి రోజున జమాఅత్ విజయములకు సమీపించుచున్నదని నేను మీకు నమ్మకము కలిగించుచున్నాను. నేను ఆత్మ పరిశీలన చేసుకున్నచో తల వంచుకుంటాను. నేనొక బలహీన, అశక్తి, నిరుపయోగ, అనర్హత, తప్పులతో నిండి వున్న వ్యక్తిని. అల్లాహ్ తఆలా నన్ను ఈ పదవికి ఎంపిక చేయుటలో గల వివేకమేమిటో నాకు తెలియదు. కాని అల్లాహ్ తఆలా ఈ కాలములో తన అనంత సహాయ, సహకారాలు అందించుచు ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లునని నేను పూర్తి నమ్మకముతో చెప్పగలను. ఇన్ షా అల్లాహ్. ఈ కాలములో అహ్మదియ్య జమాఅత్ ప్రగతిని అడ్డుకునే వారెవరు లేరు. భవిష్యత్తులో కూడ ఎవరు అడ్డుకోలేరు. ఖలీఫాల పరంపర కొనసాగు

చుండును. అహ్మదియ్య జమాఅత్ భవిష్యత్తులో గొప్ప ప్రగతి చెందు చుండును. ఇన్‌షాఅల్లాహ్."

*(అల్ ఫజల్ ఇంటర్నేషనల్–ఖిలాఫతె అహ్మదియ్య సద్ సాల జూబ్లి సంచిక 25 జూలై – 7 ఆగస్టు 2008 పుట 12,*
*(తఅస్సురాతె ఖిలాఫతె అహ్మదియ్య సద్‌సాల జూబ్లి 2008 పుట 112,113)*

ఇట్లనిరి.

"జమాఅత్ సభ్యులు ఖలీఫాను చాలా ప్రేమిస్తారు. ఖలీఫా కూడ వారిని చాలా ప్రేమించును. వారందరు అల్లాహ్ తఆలాను ప్రేమిస్తారు. ఈ పరస్పర ప్రేమానురాగాలు ఎల్లప్పుడు కొనసాగును. ఇన్‌షాఅల్లాహ్."

*(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 11–17 జూలై 2008 పుట 10,*
*(తఅస్సురాతె ఖిలాఫతె అహ్మదియ్య సద్‌సాల జూబ్లి 2008 పుట 127)*

ఖిలాఫత్ ఒక గొప్ప వరమని తెలుపుచు మన ప్రియమైన ఆధ్యాత్మిక నాయకులు అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"అల్లాహ్ తఆలా కరుణించి 14 వందల సంవత్సరముల తర్వాత ప్రసాదించిన వరము వలన తర్వాతి వారు మొదటి వారితో కలిసిపోయిరి. కావున ఈ వరమును సదా గౌరవించుట, దానిని ఎల్లప్పుడు గుర్తుంచు కొనుట, దానిచే లబ్ధి పొందుట ప్రతి అహ్మదీయుని కర్తవ్యము. ఆ వరము తర్వాత ఖిలాఫత్ వరమును కూడ జారీ చేసెను. కనుక దాని పట్ల కూడ వినమ్రత, విశ్వసనీయతతో కూడిన సంబంధమును కొనసాగించుట తప్పనిసరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై విశ్వాసమును ప్రకటించే మనము బైఅత్ నిబంధనలను ధర్మబద్ధతతో ఆచరించుట మన బాధ్యత. మీరు ద్వితీయ శక్తిని కూడ దర్శించుట అనివార్యమని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించుట సరిపోవును, ఖిలాఫత్ బైఅత్ చేయవలసిన

అవసరం లేదని వాదించేవారు హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన ప్రతిజ్ఞను విస్మరించిన వారగుదురు....ఖిలాఫత్ బైఅత్ చేయు అనుగ్రహము లభించినందున మీరు అదృష్టవంతులు. కాని దీనికి తోడు దైవభీతి ఎంతో ముఖ్యం. నేడు అహ్మదియ్య ఖిలాఫత్‌నకు వంద సంవత్సరములు పూర్తి అగుచుండగా చూడడమే గాక అల్లాహ్ తఆలా శుభములను తిలకించుచు విజయములు, సఫలముల మార్గములో అమోఘమైన ప్రగతి చెందుచున్నట్లు కూడ చూస్తున్నాము.”

*(అల్‌ఫజల్ ఇంటర్నేషనల్ 22-28 ఆగస్టు 2008 పుట 2,*
*(తఅస్సురాతె ఖిలాఫతె అహ్మదియ్య*
*సద్‌సాల జూబ్లి 2008 పుట 180-181)*

హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి.

“ప్రపంచములోని ఏ దేశములోనైనా నివసించుచున్న అహ్మదీయుల ముఖమును నేను చూచినప్పుడు వారందరిలో అహ్మదియ్య ఖిలాఫత్ పట్ల వినమ్రత, విశ్వసనీయత అను ఒక విషయమును తిలికించెదను. అతడు పాకిస్తాన్‌లో నివసించు అహ్మదీ అయినను లేక అతడు భారత్‌లో నివసించు అహ్మదీ అయినను. అతడు ఇండోనేషియా, దీవులలో నివసించు అహ్మదీ కావచ్చును లేక బంగ్లాదేశ్‌లో నివసించుచున్న అహ్మదీ కావచ్చును. అతడు ఆస్ట్రేలియాలో నివసించుచున్న అహ్మదీ అయినను లేక అతడు ఐరోపా, అమెరికాలో నివసించు అహ్మదీ అయినను లేక ఆఫ్రికాలోని సుదూర ప్రాంతములలో నివసించు అహ్మదీ కావచ్చును. వర్తమాన ఖలీఫాను చూచి ఒక ప్రత్యేక అభిమానము, విశిష్ట సంబంధము, ఒక విభిన్న కాంతి ముఖములు, కనులలో కనిపించును. హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో బైఅత్, నిజమైన విశ్వసనీయ సంబంధము, స్వచ్ఛమైన బంధము కలిగినందున మాత్రమే ఇలా జరుగతుంది. ఆంహ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల సంపూర్ణ విధేయత, అభిమాన సంబంధము కలిగివున్నందున మాత్రమే. మానవ సమాజాన్నంతటిని అల్లాహ్ తఆలా

ఆస్థానములో మోక్షము పొందినవారిగా ప్రవేశపెట్టువారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రమే అయినందున, అహ్మదియ్య ఖిలాఫత్ వారి వద్దకు చేర్చుటకు ఒక సాధనమనే అవగాహన, భావము కలిగియున్నందున మాత్రమే. ఏకైక దేవుని పాదాల చెంతన చేర్చుటకు అహ్మదియ్య ఖిలాఫత్ శక్తివంచన లేకుండా ప్రయత్నించుచున్నది. ఇటువంటి భావములు కలిగివున్న జాతిని గాని ప్రజలను గాని ఏదైనా జాతి పరాజయం పాలు చేయుగలదా? ఎన్నడు ఓడించలేదు. ప్రగతి శిఖరాలను అధిరోహించుట, మొత్తం ప్రపంచమును ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాక నీడన చేర్చుట ఇప్పుడు అహ్మదియ్య జమాఅత్ అదృష్టములో గలదు. తన వాగ్దానములను ఎన్నడు విస్మరించని అల్లాహ్ తఆలా ఈ కాలపు ఇమామ్‌తో చేసిన వాగ్దానమిది."

*(అల్‌ఫజల్ ఇంటర్నేషనల్ 31 అక్టోబర్–7 నవంబర్ 2008 పుట 12,*
*(తఅస్సురాతె ఖిలాఫతె అహ్మదియ్య*
*సద్‌సాల జూబ్లి 2008 పుట 195)*

ఖిలాఫత్ శుభముల సంక్షిప్త సారాంశమిది. వాస్తవానికి మనము శుభములన్నిటిని అంచనా వేయలేము. ఆయా వివరములను ఇచట ప్రస్తావించలేము. కాని ప్రవక్తృత్వము తర్వాత అన్ని రకాల శుభములు ఈ ఖిలాఫత్‌తో ముడిపడి వున్నవనుట ఒక స్పష్టమైన యదార్థము. ప్రతి శ్రేయస్సు దీని వల్లనే లభించును. విశ్వాసులు దీని ద్వారా మాత్రమే ప్రయోజనము పొందగలరు. ఖిలాఫత్ శుభములను పొందుటకు ఖిలాఫత్ శుభములను స్మరించుటకొనుట ఎంతో ముఖ్యమని గుర్తుంచుకోవలెను. ఈ విషయమును తెలుపుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లనిరి.

"'ఖిలాఫత్ శుభములను గుర్తుంచుకోవాలని నేను ఉపదేశించ దలచితిని. గత జాతుల సాంప్రదాయము ప్రకారము ఒక విషయమును గుర్తుంచుకొనుటకు దానికి ఒక వార్షిక దినోత్సవము నిర్ణయించుకుందురు. ఉదా॥ షియాలను చూచినచో హుసేన్ రజియల్లాహు తఆలా అన్‌హు

అమరత్వము జ్ఞాపకముందుటకు వారు సంవత్సరములో ఒక రోజు ఓదార్పు యాత్ర నిర్వహిస్తారు. ఇదే విధంగా సంవత్సరములో ఒక రోజును "ఖిలాఫత్ దినోత్సవము"గా నిర్వహించాలని నేను సభ్యులకు సూచించుచున్నాను. ఖిలాఫత్ ఏర్పాటైనందుకు ఇందులో వారు అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపవలెను. తమ గత చరిత్రను స్మరించుకోవలెను. ముందస్తుగా అల్లాహ్ తఆలా నాకు చూపించిన స్వప్నములు, దర్శనములను కూడ ప్రస్తావించ వలెను. ఎందుకనగా అల్లాహ్ తఆలా వాటికి కార్యరూపం దాల్చి ఇప్పటికి అతని శుభములు ఖిలాఫత్ వెంట వున్నవని నిరూపించెను."

*(అల్ ఫజల్ 1 మే 1957)*

## వర్తమాన ఖలీఫా పట్ల అభిమానము, విధేయత మన బాధ్యతలు

ఖిలాఫత్‌తో సత్సంబంధము కలిగి, విశ్వసనీయత, అభిమానముతో వ్యవహరించుట అనగా వర్తమాన ఖలీఫా ప్రతి ఆదేశమును పాటించుట. వారి ప్రతి పిలుపును తుచ తప్పకుండా ఆచరించవలెను. వారి అడుగు జాడలను అనుసరించుచు లక్ష్యములను చేధించవలెను. కావున ఈ దైవ వ్యవస్థను నిరాకరించి దీని నుండి దూరమైన వారు, దీని పట్ల అవిధేయులైన వారిని పవిత్ర ఖుర్‌ఆన్ ఫాసిఖ్ (అవిధేయుడు) అని నిర్ధారించెను. హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి.

"వర్తమాన ఇమామ్ బైఅత్ చయకుండానే మృతి చెందిన వ్యక్తి మూర్ఖత్వముతో మరణించినట్లగును."

*(ముస్లిం కితాబుల్ అమారతి)*

ఖలీఫా బైఅత్ చేసిన తర్వాత అతడు ఖలీఫా ఉపదేశములు, ఆదేశములను అనుసరించనిచో అతడు కూడ బైఅత్ చేయని లేదా

నిరాకరించిన వారిలోనే పరిగణింపబడును. వాస్తవానికి వారి కంటే ఎక్కువ దురదృష్టుడగును. ఎందుకనగా అతడు వారి కంటే ఎక్కువ బాధ్యుడైనందున అధిక శిక్షకు అర్హుడుగును.

జమాఅత్ వ్యవస్థ ఖిలాఫత్ తోనే ముడిపడి వున్నది. ఎందుకనగా జమాఅత్ వ్యవస్థ ఖలీఫా ద్వారనే (SET UP) తీర్చిదిద్దబడును. దీని ద్వారా నిర్ణీత పనులు సకాలంలో సులభంగా పూర్తి చేయబడును. ఈ వ్యవస్థ పట్ల సంపూర్ణ విధేయత వహించుట ఎంతో ముఖ్యము. దీనిని విడిచి విధేయత, విశ్వసనీయతను ప్రకటించుట ఒక భ్రమ మాత్రమే అగును. అది అల్లాహ్ తఆలా దృష్టిలో ఆమోదించబడక ఒక అవిధేయత అనబడును.

ఒక విశ్వాసి ఖలీఫా పిలుపును వినుట విధేయతలో మొదటి విషయము. ఖలీఫా నోట ఏ పిలుపు వెలువడునోనని నిరీక్షించుచుండవలెను. విశ్వాసుల పద్ధతి పవిత్ర ఖుర్ఆన్‌లో

سَمِعْنَا وَاَطَعْنَا

“మేము విన్నాము, మేము విధేయత వహించినాము” అని ప్రస్తావించబడెను. వారు సదా పుణ్య విషయములను అతి శ్రద్ధతో వింటారు, అర్థము చేసుకుంటారు, గుర్తుంచుకుంటారు. అనంతరం ఆయా విషయములను మనస్ఫూర్తిగా ఆచరిస్తారు. వినని వ్యక్తి ఎలా పాటించును? రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరని హదీస్ షరీఫ్‌లో గలదు.

اُوْصِيْكُمْ بِتَقْوَى اللّٰهِ وَالسَّمْعِ وَالطَّاعَةِ

*(తిర్మజి కితాబుల్ ఈమాన్ కితాబుల్ అఖజ బిస్సున్నహ్)*

అనగా మీరు దైవభీతిని అవలంభించాలని. విని, ఆచరించాలని మీకు గట్టి ఉపదేశమిచ్చుచున్నాను.

దైవభీతిని పొందుటకు రెండు పెద్ద మార్గములు గలవని దీనితో తెలియుచున్నది. ఒకటి అతి శ్రద్ధగా ఆదేశములను వినుట, రెండవది వాటిని ఆచరించుట. (విధేయత వహించుట) నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపినట్లు కూడ హదీసులలో గలదు.

اِسْمَعُوْا وَاَطِيْعُوْا

*(బుఖారి కితాబుల్ ఇహ్కామ్ బాబ్ అస్సమ్వు వత్తాఅతు)*

అనగా వినుము, విధేయత వహించుము.

ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపిరని హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజియల్లాహు తఆలా అన్హు ఉల్లేఖించిరి. కిస్మిస్ (ఎండు ద్రాక్ష) కు సమానంగా తల వున్నటువంటి ఎబిసీనియా బానిస కూడ మీపై నియమించ బడినను వినుము, విధేయత వహించుము.

*(సహీ బుఖారి కితాబుల్ ఇహ్కామ్, బాబ్ అస్సమ్వు వత్తాఅతు లిల్ఇమామి మాలమ్ తకున్ మాసియతున్)*

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపినట్లు నేను విన్నానని హజ్రత్ ఇబ్నె ఉమర్ రజియల్లాహు తఆలా అన్హు ఉల్లేఖించిరి. అల్లాహ్ తఆలా అవిధేయత వహించిన వ్యక్తి ప్రళయ దినమున ఎలాంటి నిదర్శనము లేదా సాకు లేని నిస్సహాయ స్థితిలో అల్లాహ్ తఆలాతో భేటి అగును. వర్తమాన ఇమామ్ బైఅత్ చేయకుండా మరణించిన వ్యక్తి మూర్ఖత్వ, దుర్మార్గ మరణము పొందినట్లే అగును.

*(సహీ ముస్లిం కితాబ్ బాబ్ వుజూబు ములాజిమతు జమాఅతుల్ ముస్లిమీన్)*

మరో హదీసులో ఇట్లు గలదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరని హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు తఆలా అన్హు ఉల్లేఖించిరి. దుఃఖము, సుఖము, ఆనందము, ఇబ్బంది, హక్కుల అపహరణ, ప్రాధాన్య వ్యవహారము అనగా ప్రతి స్థితిలో పాలకుల ఆదేశములను వినుట, విధేయత వహించుట మీకు తప్పనిసరి.

*(సహీ ముస్లిం కితాబుల్ అమారతి)*

హజ్రత్ ఉబాదహ్ బిన్ వలీద్ తన తాత కథనమును తన తండ్రి మాధ్యముతో ఇట్లు ఉల్లేఖించిరి. మేము వింటాము, విధేయత వహిస్తామని, సుఖ దుఃఖములు, సంతృప్తి, అసంతృప్తిలో, మాకు హక్కులు కలిగించ

బడినను, మా హక్కులు హరించబడినను మేము వివాదము సృష్టించమని, నాయకత్వము లక్షణములు గల వ్యక్తి నాయకత్వములో, ఎక్కడున్నను మేము సత్యమే పలుకుతాము, దైవ మార్గములో నిందించు వాని నిందతో మేము భయపడమని మేము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ చేసితిమి.

*(సహీ ముస్లిం కితాబుల్ అమారతి–బాబ్ వుజూబ్ తాఅతుల్ అమ్రి)*

మరో హదీసులో ఇట్లు గలదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపిరని హజ్రత్ అబ్దుల్లాహ్ ఉల్లేఖించిరి. ఆ విషయము అతనికి ఇష్టమున్నను ఇష్టము లేకున్నను విని, విధేయత వహించుట ప్రతి ముస్లిం కర్తవ్యము. కాని అతనికి పాపము గురించి ఆదేశమివ్వబడినచో అట్టి ఆదేశమును పాటించవలసిన, విధేయత వహించవలసిన అవసరం లేదు.

*(సహీ బుఖారి కితాబుల్ ఇహ్కామ్ బాబ్*
*అస్సమ్వు వత్తాఅతు లిఇమామి)*

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లన్నట్లు హజ్రత్ అబూహురైరహ్ రజిల్లాహు తఆలా అన్హు తెలిపిరి. నా విధేయత వహించిన వాడు అల్లాహ్ తఆలా విధేయత వహించెను. నా అవిధేయత వహించినవాడు అల్లాహ్ తఆలా అవిధేయత వహించెను. నా దూత (అమీర్) విధేయత వహించిన వాడు నా విధేయత వహించెను. నా దూత (అమీర్) అవిధేయత వహించినవాడు నా అవిధేయత వహించెను.

*(సహీ ముస్లిం కితాబుల్ అమారతి–బాబ్ వుజూబ్ తాఅతుల్ అమ్రి)*

అనగా ప్రవక్త లేదా అతని ఉత్తరాధికారుల ఆదేశమును విని విధేయత వహించుట, పాటించుటకు సంకల్పించుట ఒక నిజమైన విశ్వాసి ప్రత్యేక గుర్తింపు.

ఖిలాఫత్, జమాఅత్ వ్యవస్థ పట్ల విధేయత, మన బాధ్యతల గురించి గౌవరనీయ ఖలీఫాల కొన్ని పంక్తులను పాఠకుల కొరకు ఇచట పొందుపరచనైనది. వాటి ద్వారా ఈ అంశము పట్ల మరింత స్పష్టమైన

అవగాహన కలుగును. వబిల్లాహిత్తౌఫీఖ్.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు తఆలా అన్హు ఇట్లనిరి.

"అల్లాహ్ తఆలా తన కృపానుసారము మరల ముస్లిములను జీవింపజేయుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా అహ్మదియ్య జమాఅత్‌లో ఖిలాఫత్‌ను ఏర్పాటు చేసెను. కావున నేను నా జమాఅత్‌నకు చెప్పదచలినదేమనగా మీరు ఎల్లప్పుడు తమను తాము ఖిలాఫత్‌తో జోడించుకోగలరు. ఖిలాఫత్ కొనసాగింపు కొరకు త్యాగములు సమర్పించండి. మీరిలా చేసినచో ఖిలాఫత్ సదా మీలో కొనసాగును. నేను మీ చేతిలో ఖిలాఫత్‌ను పెట్టినానని చెప్పుటకే అల్లాహ్ తఆలా ఖిలాఫత్‌ను మీ చేతిలో పెట్టెను. మీరు కోరినచో ఇది మీలో కొనసాగును. అల్లాహ్ తఆలా కోరినచో దైవవాణి ద్వారా కూడ దీనిని స్థాపించేవాడు. కాని అతడు అలా చేయలేదు. మీరు ఖిలాఫత్‌ను కొనసాగించదలచినచో నేను కూడ కొనసాగింతునని అతడు స్పష్టము చేసెను. మీరు ఖిలాఫత్‌ను ఆశించుచున్నారా లేదా అని అతడు మీ నోట పలుకించదలచెను. ఇప్పుడు మీరు నోరు మూసుకున్నా లేక ఖిలాఫత్ ఎన్నికలో అర్హతను దృష్టియందుంచు కోకపోయినచో మీరు ఈ వరమును కోల్పోవుదురు. కనుక ముస్లిముల వినాశన కారణముల గూర్చి ఆలోచించండి. తమను తాము మృత్యువు నుండి రక్షించుకోండి. మీ తెలివి తేటలు చురుకుగా వుండవలెను. మీరు గొప్ప సాహసము కలిగివుండవలెను. మీరు నది పారుదలను త్రిప్పు పర్వతములు కాకుము. నీటిని సులభంగా ప్రవహించేటట్లు చేయు చానల్ (channel) గా మీరు మారండి. మీరొక టన్నెల్ (సొరంగము). రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా లభించిన అల్లాహ్ తఆలా శుభమును ముందున్న వారికి అందించుట దాని పని. మీరిలా చేయుటలో విజయులైనచో మీరు ఎన్నడు మృతి చెందని జాతిగా మారుదురు. కాని ఈ దైవ శుభముల మార్గములో మీరు ఆటంకిగా మారినచో, దాని మార్గములో రాయిగా మారి

నిలబడిన సమయము మీ జాతి వినాశన సమయమగును. అలాంటప్పుడు మీ వయసు పెరుగదు, గత జాతులు మరణించినట్లే మీరు కూడ మరణింతురు."

*(తఫ్సీర్ సూర నమల్ తఫ్సీరె కబీర్ సంపుటి 7 పుట 429-430)*

"అల్లాహ్ తఆలా ప్రవక్త పిలుపు మీ చెవులలో ఎప్పుడు పడినను మీరు వెంటనే లబ్బైక్ అని సమాధానమిచ్చుట, దానిని ఆచరించుటకు పరుగెత్తుట మీ కర్తవ్యము. ఇందులోనే మీ ప్రగతి రహస్యము దాగి వున్నది. ఒక వ్యక్తి నమాజ్ చదువుచున్నను నమాజ్ విడిచి అల్లాహ్ తఆలా ప్రవక్త పిలుపునకు సమాధానమిచ్చుట అతని కర్తవ్యము. ఇదే ఆదేశము తమ స్థాయిని బట్టి ప్రవక్త ఖలీఫాకు కూడ వర్తించును. అతని పిలుపును విని హాజరగుట కూడ తప్పని సరి అగును."

*(తక్రీర్ మన్సబె ఖిలాఫత్, నిజామె ఖిలాఫత్ కి బరకాత్ ఔర్ హమారి జిమ్మదారియాం పుట 42)*

"క్రమ శిక్షణ గల జమాఅత్‌లపై కొన్ని బాధ్యతలు మోపబడును. వాటిని నెరవేర్చనిదే అవి సరియైన రీతిలో పని చేయలేవు....ఆ బాధ్యతలు, నియమములో ఒక ముఖ్యమైన బాధ్యత, నియమమేమనగా వారొక ఇమామ్ హస్తమున బైఅత్ చేసినందున ఇమామ్ ఏమి అంటున్నాడో అతని నోటి వైపు చూస్తుండవలెను. అతను అడుగు వేసిన తర్వాత అడుగు వేయవలెను. ...ఆదేశించుట ఇమామ్ పని కాగా అచరించుట సభ్యుల బాధ్యత."

*(అల్ ఫజల్ 5 జూన్ 1937, నిజామె ఖిలాఫత్ కి బరకాత్* ఔర్ హమారి జిమ్మదారియాం పుట 42,43)

"ఖిలాఫత్ అల్లాహ్ తఆలా సూత్రము. ఇది ఎటువంటి సూత్రమనగా దీనిని పట్టుకొని మాత్రమే మీరు అభివృద్ధి చెందగలరు. దానిని విడిచిన వాడు నాశనమగును."

*(దర్సుల్ ఖుర్ఆన్ దివి: 1 మార్చి 1912, దర్సుల్ ఖుర్ఆన్ పుట 67-84 ముద్రణ నవంబర్ 1912)*

"ఖిలాఫత్ ఇస్లాం విడదీయరాని భాగమని మా విశ్వాసము. దీని పట్ల తిరుగుబాటుకు పాల్పడిన వ్యక్తి ఇస్లాం పట్ల తిరుగుబాటుకు గురైనట్లే అగును. మన ఈ ఆలోచన సరియైనచో ఈ విశ్వాసమును నమ్మినవారి కొరకు

اَلْاِمَامُ جُنَّةٌ يُقَاتَلُ مِنْ وَّرَائِهٖ

అనగా ఇమామ్ ఒక కవచం. దాని మాటున యుద్ధము చేయబడునను విషయము చాలా ప్రాముఖ్యత గలదగును. ఎందుకనగా ముస్లిములలో ఆచరణాపరమైన ఐక్యత, ఆలోచనాపరమైన ఐక్యత నెలకొల్పుటయే ఖిలాఫత్ ఉద్దేశము. ఖలీఫా ఆదేశములను పూర్తిగా పాటించినప్పుడే ఆచరణాపరమైన ఐక్యత, ఆలోచనాపరమైన ఐక్యత ఏర్పడును. నమాజ్‌లో ఇమామ్ రుకు వెనుక రుకు, నిలబడడంతో నిలబడడం, సజ్దాహ్‌తో పాటు సజ్దాహ్ చేసినట్లే వర్తమాన ఖలీఫా సంజ్ఞ ప్రకారము జమాఅత్ మొత్తం నడుచుట, అతని ఆదేశము కంటే అడుగు ముందుకు వేయక పోవడమే మేలు. నమాజ్‌లో వుండే ఇమామ్ కొందరు వ్యక్తులకు ఇమామ్‌గా వుండును. అతని రుకు, సజ్దాహ్ కంటే ముందు రుకు లేదా సజ్దాహ్‌లోకి వెళ్ళిన వ్యక్తి లేదా అతని కంటే ముందు తల లేపిన వ్యక్తి పాపిష్టుడని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం బోధించిరి. యావత్ జాతికి ఇమామ్ అయిన, అందరు అతని హస్తమున బైఅత్ చేసిన వ్యక్తి విధేయత ఎంత ముఖ్యమో భావించగలరు.....కావున మీరందరు ఇమామ్ సంజ్ఞ ప్రకారము నడుచుకోండి. అతని ఆదేశమును వీడి ఇసుమంత కూడ అటు ఇటు కదలకూడదు. అతను ఆదేశించినప్పుడు ముందుకు వెళ్ళండి, అతను ఆగమన్నప్పుడు ఆగండి. ఎటు వెళ్ళమని చెప్పునో అటు మాత్రమే వెళ్ళండి. ఎటు వెళ్ళకూడదని చెప్పునో అటు వెళ్ళకండి."

*(అన్వారుల్ ఉలూమ్ సంపుటి 14 పుట 515-516, ఖియామె అమన్ ఖానూన్ కి పాబంది కె ముతల్లిఖ్ జమాఅతె అహ్మదియ్యా కా ఫర్జ్)*

ఇంకా ఇట్లనిరి.

"వృక్షముతో సంబంధమున్న శాఖకు మాత్రమే ఫలములు వచ్చును. వృక్షము నుండి విడిపోయిన శాఖకు ఫలములు రావు. అదే విధంగా తమను తాము ఇమామ్‌తో జోడించుకున్న వ్యక్తి మాత్రమే జమాఅత్‌నకు ప్రయోజనకారిగా మారును. ఒక వ్యక్తి ఇమామ్ నుండి విడిపోయినచో అతడు ఎన్ని ప్రాపంచిక విద్యాబుద్దులు కలిగివున్నను అతడు మేక పిల్లంత పని కూడ చేయలేడు. మీరు ప్రగతి చెందదలచినచో, ప్రపంచమును జయించదలచినచో మీరు ఖిలాఫత్‌తో సంబంధము కలిగివుండగలరని నేను మీకు ఉపదేశించు చున్నాను, మీకు సందేశమిచ్చుచున్నాను. అల్లాహ్ తఆలా ఈ సూత్రమును గట్టి పట్టుకోగలరు. ఖిలాఫత్‌తో ముడిపడి వుండుటలోనే మన ప్రగతి మొత్తం ఆధారపడి వున్నది."

*(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 23-30 మే 2003 పుట 1)*

"క్రమ శిక్షణ గల జమాఅత్‌లపై కొన్ని బాధ్యతలు మోపబడును. వాటిని నెరవేర్చనిదే అవి సరియైన రీతిలో పని చేయలేవు....ఆ బాధ్యతలు, నియమములో ఒక ముఖ్యమైన బాధ్యత, నియమమేమనగా వారొక ఇమామ్ హస్తమున బైఅత్ చేసినందున ఇమామ్ ఏమి అంటున్నాడో అతని నోటి వైపు చూస్తుండవలెను. అతను అడుగు వేసిన తర్వాత అడుగు వేయవలెను. ఫలితంగా జమాఅత్‌ను మొత్తం ప్రభావితం చేసేటటువంటి పనులలో సభ్యులు ఎన్నడు పాల్గొనకూడదు. అలాంటప్పుడు ఇమామ్ అవసరము ఏమాత్రం వుండదు...ఆదేశించుట ఇమామ్ పని కాగా అచరించుట సభ్యుల బాధ్యత."

*(అల్ ఫజల్ 5 జూన్ 1937)*

"ఖలీఫా ఉపాధ్యాయుడు కాగా జమాఅత్ ప్రతి సభ్యుడు శిషువు. ఖలీఫా నోట వెలుడిన ఒక్క పదమును కూడ ఆచరించకుండా వీడకూడదు."

*(అల్ ఫజల్ 2 మార్చి 1946)*

"ఓ మిత్రులారా! నిద్రావస్తను వీడండి. తమ స్థాయిని గుర్తించండి. ప్రపంచ పటములో ఎక్కడా లభించనటువంటి విధేయతను ఆదర్శంగా

చూపండి. కనీసం వంద మందిలోని వంద మంది విధేయత వహించేటట్లు భవిష్యత్తులో కార్యాచరణ రూపొందించండి. మీ రక్షణ కొరకు ఏర్పాటు చేసినటువంటి కవచం (ఢాలు) నుండి ఏ ఒక్కరు బయట వుండకుండా జాగ్రత్త పడండి. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆత్మ సంతోషించేటట్లు

اَلْاِمَامُ جُنَّةٌ يُقَاتَلُ مِنْ وَّرَائِهِ

(ఇమామ్ ఒక కవచం. దాని మాటున యుద్ధము చేయబడును) ను పాటించండి."

*(అన్వారుల్ ఉలూమ్ సంపుటి 14 పుట 525)*

"వర్తమాన ఖలీఫా నోట ఏదేని విషయము వెలువడినచో అన్ని ప్రణాళికలు, అన్ని ప్రతిపాదనలు, అన్ని అభిప్రాయములను పక్కకు పెట్టి, వర్తమాన ఖలీఫా నోట వెలువడిన ప్రణాళిక, ప్రాతిపాదన మాత్రమే ఉపయోగ పడునని భావించుటయే ఖిలాఫత్ అనబడును. ఈ స్ఫూర్తి జమాఅత్‌లో ఏర్పడనంత వరకు సకల ప్రసంగములు, సమస్త ప్రణాళికలు, సర్వ ప్రాతిపాదనలు విఫలమగును."

*(ఖుత్బా జుమా 24 జనవరి 1936,*
*అల్ ఫజల్ 31 జనవరి 1936 పుట 9)*

"ఇమామ్, ఖలీఫా అవసరమేమనగా విశ్వాసి ప్రతి అడుగు అతని అడుగుజాడలలో వేయును. తన కోరికలు, ఆశయాలను అతని ఇష్టము, కోరికలకనుగుణంగా చేసుకొనును. తమ ప్రణాళికలను అతని ప్రణాళికల ప్రకారము మార్చుకొనును. తమ సంకల్పములను అతని సంకల్పము మేరకు చేసుకొనును. తమ కోరికలను అతని కోరకలకనుగుణంగా మార్చుకొనును. తమ సామాగ్రిని అతని సామాగ్రి ప్రకారము సర్దుకొనును. విశ్వాసులు ఈ స్థాయికి చేరుకున్నచో సఫలము, విజయము వారికి తప్పక లభించును."

*(అల్ ఫజల్ 4 సెప్టెంబర్ 1994, నిజామె ఖిలాఫత్ కి*
*బరకాత్ ఔర్ హమారి జిమ్మదారియాఁ పుట 44,45)*

"అల్లాహ్ తఆలా దూత అయిన వ్యక్తి నోటి నుండి వెలువడిన ప్రతి విషయము పట్ల విధేయత వహించుటయే విశ్వాసము అనబడునని గుర్తుంచుకోండి."

*(అల్ ఫజల్ 15 డిసెంబర్ 1994,*
*నిజామె ఖిలాఫత్ కి*
*బరకాత్ ఔర్ హమారి జిమ్మదారియాం పుట 45)*

"నేను మసీహ్ మౌవూద్‌ను విశ్వసిస్తానని ఒకరు వెయ్యి సార్లు పలికినను, నేను అహ్మదియ్యత్‌ను విశ్వసిస్తానని ఒకరు వెయ్యి సార్లు ప్రకటించినను ఈ కాలములో ఎవరి హస్తమున అల్లాహ్ తఆలా ఇస్లాంను స్థాపించదలచెనో అతని హస్తమున తన హస్తము ఇవ్వనిదే ఈ ప్రకటనలన్నియు నిరర్థకమగును. జమాఅత్‌లోని ప్రతి వ్యక్తి అతని విధేయత వహించనంత రవకు, అతని విధేయతలో తమ జీవితములోని ప్రతి క్షణమును గడపడో అప్పటి వరకు అతడు ఎలాంటి ప్రాముఖ్యత, ప్రాధాన్యతకు అర్హుడు కాజాలడు."

*(అల్ ఫజల్ 15 నవంబర్ 1946)*

"నిస్సందేహంగా నేను ప్రవక్తను కాను, కాని ప్రవక్తృత్వ అడుగుజాడలలో నిలిచియున్నాను. నా అవిధేయుడైన ప్రతి వ్యక్తి ప్రవక్తకు అవిధేయుడుగా మారును.....నా విధేయత వహించినవాడు అల్లాహ్ తఆలా విధేయత వహించినవాడగును."

*(అల్ ఫజల్ 4 సెప్టెంబర్ 1937)*

"ఖలీఫా ఆదేశించిన విషయమును పాటించని వ్యక్తి అల్లాహ్ తఆలా అతని ప్రవక్త ఆదేశమును పాటించని వ్యక్తిగా నేరస్తుడగును. ఇందుకు శాసనము ఎలాంటి శిక్ష విధించలేదు. కాని ఈ అవిధేయతే ఒక రకంగా శిక్షగా భావించబడెను. ఖలీఫా ఆదేశమును పాటించలేదనే భావనే ఒక శిక్షగా అనిపించును. ఇదే నిజమైన శిక్ష. ఇతర శిక్షలు కొన్ని వివేకముల వలన ఇవ్వబడును. ఎందుకనగా అల్లాహ్ తఆలా ఏర్పాటు చేసిన సంస్థ,

నియమించిన ఖలీఫా అవిధేయత కంటే పెద్ద శిక్ష ఏముండును. అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త ఆగ్రహమే ఒక పెద్ద శిక్ష. నరకపు శిక్షను అల్లాహ్ తఆలా ఆగ్రహమని భావించబడెను. నిస్సందేహంగా ఆదేశములను పాటించనివారికి శిక్ష విధించబడలేదు. కాని అవి పాటించదగ్గ ఆదేశములే.”

*(రిపోర్ట్ మజ్లిసె ముశావిరత్ 1942 పుట 25,*
*ఖిలాఫత్ అలా మిన్‌హాజిన్నుబువ్వత్ సంపుటి 3 పుట 558)*

“అల్లాహ్ తఆలా తన కృపానుసారము మరల ముస్లిములను జీవింపజేయుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా అహ్మదియ్య జమాఅత్‌లో ఖిలాఫత్‌ను ఏర్పాటు చేసెను. కావున నేను నా జమాఅత్‌నకు చెప్పదచలినదేమనగా మీరు ఎల్లప్పుడు తమను తాము ఖిలాఫత్‌తో జోడించుకోగలరు. ఖిలాఫత్ కొనసాగింపు కొరకు త్యాగములు సమర్పించండి. మీరిలా చేసినచో ఖిలాఫత్ సదా మీలో కొనసాగును. నేను మీ చేతిలో ఖిలాఫత్‌ను పెట్టినానని చెప్పుటకే అల్లాహ్ తఆలా ఖిలాఫత్‌ను మీ చేతిలో పెట్టెను. మీరు కోరినచో ఇది మీలో కొనసాగును.”

*(తఫ్సీరె కబీర్ సంపుటి 7 పుట 430)*

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

“...ఖలీఫాలను అల్లాహ్ తఆలా నియమించును. తాను స్వయంగా వారి భయాలను దూరము చేయును. ఇతరుల ఇష్టానుసారము అనుక్షణం ఒక జీతగాని వలె పనిచేయుచున్న వ్యక్తికి భయమెలా? అతను దైవ ఏకత్వమును నమ్మినవాడెలా అగును. ఖలీఫాలను అల్లాహ్ తఆలాయే నియమించును. వారి భయాన్ని శాంతిగా మార్చును. వారు అల్లాహ్ తఆలానే ఆరాధింతురు. ఎవరిని అతనికి భాగస్వామిగా చేయరు. ఒక ప్రవక్తను ఒక్క వ్యక్తి కూడ విశ్వసించనిచో అతని ప్రవక్తృత్వములో ఎలాంటి తేడా రాదు. అతను ప్రవక్తగానే యుండును. ఇదే విషయము ఖలీఫాకు వర్తించును. అతణ్ణి అందరు విడిచినను అతడు ఖలీఫాగానే యుండును. ఎందుకనగా

అసలుకు వర్తించిన విషయమే నకలుకు వర్తించును. ప్రభుత్వ అధికారము కొరకు మాత్రమే ఖలీఫా అయిన వ్యక్తి అసత్యుడు. కాని సంస్కరణ కొరకు అల్లాహ్ తఆలా తరపున పని చేయుచున్నచో ప్రపంచమంతా అతనికి శత్రువుగా మారినను అతడు దైవ ప్రియుడనబడును.”

*(మన్సబె ఖిలాఫత్ –*
*అన్వారుల్ ఉలూమ్ సంపుటి 2 పుట 53,54,*
*ఖుత్బాతె మస్రూర్ సంపుటి 2 పుట 201-202*
*ముద్రణ ఖాదియాన్ 2005)*

“...అల్లాహ్ తఆలా ఈ గొప్ప వరమును గౌరవించుట మీ కర్తవ్యము. ఇందుకు అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపండి. వర్తమాన ఖలీఫా, జమాఅత్ వ్యవస్థతో ఎన్నడు తెగని విధంగా ప్రేమ, విధేయత బంధమును అలవర్చుకొనుము. ఈ విషయమే మీకు ప్రధాన గుర్తింపుగా మారవలెను. అల్లాహ్ తఆలా మిమ్ములను పుణ్యము, దైవభీతి, వినమ్రత, విధేయతలో గొప్ప ఆదర్శముగా చేయుగాక!...మీరు ధర్మబద్ధతపై నిలిచినచో, వర్తమాన ఖలీఫాతో మీరు ఆదరాభిమానాల సంబంధము కలిగివున్నచో, జమాఅత్ వ్యవస్థ పట్ల మీ హృయదములో విధేయత, గౌరవము ఉద్రేకించుచున్నచో అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో తన విశ్వాసులతో చేసిన వాగ్దానములకు మీరు శాశ్వతంగా అర్హులగుదురని నేను మీకు నమ్మకంగా చెప్పుచున్నాను. దీని శుభము వలన మీ ఇహపరలోకము రెండు చక్కబడును. మీకు స్థిరత్వము కూడ లభించును. దీని శుభము వలన మీ భయాలను అల్లాహ్ తఆలా ఎల్లప్పుడు శాంతిగా మార్చివేయును. కాని ప్రార్థన, సత్కర్మలు ఇందుకు అనివార్యము. వీటిని దృష్టియందుంచుకోండి. వర్తమాన ఖలీఫా పిలుపుపై లబ్బైక్ అనుటకు సదా సిద్ధంగా వున్నచో సఫలములు మీ పాదాలను చుంబించును. ఇహపరలోక అభివృద్ధితో మీరు సత్కరించబడుదురు. ఇన్ షా అల్లాహ్. నా ఈ ఆదేశములను పాటించుటకు అల్లాహ్ తఆలా మిమ్ములను అనుగ్రహించుగాక! మీరు స్వచ్ఛమైన రీతిలో ఈ పవిత్ర పట్టణ హక్కును

చెల్లించువారగుదురు గాక! ఆమీన్."

*(రిసాలా అన్సారుల్లాహ్ ఖాదియాన్ ఖిలాఫతె అహ్మదియ్యా సద్సలా జూబ్లి నంబర్ 2008 పుట 29)*

"మీరు అల్లాహ్ తఆలా కొరకు ఖిలాఫత్‌ను అభిమానించుచున్నారని మీరు ప్రకటించినచో ఖిలాఫత్ వ్యవస్థలో ఒక భాగమైన జమాఅత్ వ్యవస్థ పట్ల కూడ సంపూర్ణ విధేయత వహించవలెనని గుర్తుంచుకోగలరు."

*(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 15 జూలై 2005)*

"జమాఅత్ వ్యవస్థతో పాటు జమాఅత్ హెూదాదారుల విధేయత వహించుటలోనే అల్లాహ్, ప్రవక్త విధేయత దాగి వున్నది. వారి ఆదేశములను, వారి నిర్ణయాలను పాటించండి. ఇవి తప్పుడు తీర్పులు అయినచో సహనము పాటించినందుకు అల్లాహ్ తఆలా మీకు ప్రతిఫలము నొసంగును. ఎందుకనగా మీరు ప్రళయ దినమును నమ్మినచో అల్లాహ్ తఆలాకే ఈ విషయమును అప్పగించండి. తమ విభేదముపై మొండిగా వ్యవహరించు అధికారము మీకు లేదు. మీ బాధ్యత కేవలం విధేయత, విధేయత, విధేయత."

*(ఖుత్బాతె మస్రూర్ సంపుటి 1 పుట 258-266)*

"ఇప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన బానిస బానిసత్వము, ఖిలాఫత్ విధేయతలోనే అల్లాహ్ తఆలా శుభములను ఆకర్షించు మార్గములు గలవు. ఇది తప్ప మరెలాంటి మార్గము లేదు. ఈ విషయమును అర్థము చేసుకొను భాగ్యము అహ్మదీయులందరికి అల్లాహ్ తఆలా కలిగించుగాక! ... మనము త్వరతగతిన ప్రపంచములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకమును పాతి, ప్రపంచములో ఇస్లాం ప్రభుత్వమును స్థాపించుటకు ఈ వినమ్రత, విశ్వసనీయత, విధయేత సంబంధమును పెంచుచు పోవు గాక!"

*(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 12-18 జూన్ 2015 పుట 10)*

"తమను తాము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో జోడించిన తర్వాత ఖిలాఫత్ పట్ల సంపూర్ణ విధేయత అన్నిటికంటే

ముఖ్యమైన విషయము. దీని వల్లనే జమాఅత్‌లో దృఢత్వము, ఆధ్యాత్మికలో ప్రగతి ఏర్పడును. వర్తమాన ఖలీఫా ప్రతి తీర్పును ఆనందముతో స్వీకరించే విధంగా ఖిలాఫత్ పట్ల అవగాహన, దాని గురించి సరియైన జ్ఞానము, విజ్ఞానము జమాఅత్‌లో కల్పించవలెను. మనసులో ఎలాంటి అవరోధము ఏర్పడకూడదు, విషయమును విని ఎటువంటి ఆటంకము కలుగకూడదు. ... ఎట్టి పరిస్థితిలోనైనా వర్తమాన ఖలీఫా విధేయత, జమాఅత్ వ్యవస్థ విధేయతకు ఒక ప్రాధాన్యత గలదు. ప్రతి ఒక్కరికి ఈ ప్రాధాన్యత గురించి తెలియవలెను."

*(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 12–18 జూన్ 2015 పుట 10)*

"సంపూర్ణ విధేయత వహించుట ప్రతి అహ్మదీకి తప్పనిసరి. ప్రతి ఒక్కరు పరిపూర్ణ విధేయత వహించినచో ఆధ్మాత్మిక శిఖరముల వైపు మనము పరుగెత్తవచ్చును."

*(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 12–18 జూన్ 2015 పుట 10)*

"ప్రతి ఒక్కరు తమ విధేయతను పరీక్షించుకొనుటకు తన హృయదములో కాంతి ఏర్పడుతుందా? విధేయత వలన ఆత్మలో అభిరుచి, ప్రకాశము కలుగుతుందా? అని ఆత్మ పరిశీలన చేసుకోవలెను. ప్రతి ఒక్కరు ఈ విధంగా ఆలోచించినచో విధేయతలో ఏ ప్రామాణికమునకు అతను చేరుకున్నాడో, ఎంత వరకు అల్లాహ్ తఆలా విధేయత వహించుచున్నాడో, ఎంత వరకు ప్రవక్త విధేయత వహించుచున్నాడో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంచే స్థాపించబడిన ఖిలాఫత్ వ్యవస్థ పట్ల ఎంత వరకు విధేయత వహించుచున్నాడో తెలుసుకొనవచ్చును. అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త విధేయత వహించిన తర్వాత కూడ ఎలాంటి కాంతి లభించనప్పుడు ఎటువంటి ప్రయోజనము లేదు. వర్తమాన ప్రభుత్వ విధేయత వలన సుఖశాంతులు లభించును, కాని ఆధ్యాత్మిక కాంతి, అభిరుచి ఆధ్యాత్మిక వ్యవస్థ విధేయతతోనే లభించును."

*(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 12–18 జూన్ 2015 పుట 10)*

"...అమీర్లు కూడ, సదర్లు కూడ, హోదాదారులు కూడ, ఉపశాఖల హోదా దారులు కూడ వర్తమాన ఖలీఫా ప్రతినిధులు. కావున వర్తమాన ఖలీఫా వలె వీరు తమ పనులలో, తమ విధులను నిర్వహించుటలో ఆలోచించవలెను. కేంద్ర స్థాయిలో ఇచ్చిన ఆదేశములను పాటించవలెను. ఇలా చేయనిచో వారు తమ పదవి హక్కును చెల్లించడం లేదు. దాని న్యాయబద్ధమైన ఆశయాలను పూర్తి చేయడం లేదు."

*(ఖుత్బాతె మస్రూర్ సంపుటి 2 పుట 951)*

శూరా ప్రతినిధులకు, ఇతర హోదాదారులకు వర్తమాన ఖలీఫా విధేయత గురించి సూచించుచు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"శూరా నిర్ణయాలను ఆచరింపజేయుట శూరా ప్రతినిధుల, హోదాదారుల కర్తవ్యము. ఈ తీర్పులు వర్తమాన ఖలీఫాచే ఆమోదించ బడినందున వాటి ఆచరణకు పూర్తి శ్రద్ధ చూపినచో అనుకోకుండానే వర్తమాన ఖలీఫా నిర్ణయములను తక్కువ చూపు చూసినట్లగును. దీని అర్థమేమనగా విధేయత పరిధిని దాటుచున్నారు.

బాధ్యతలు అప్పగించబడిన వారు విధేయతలో గొప్ప ఆదర్శముగా నిలబడ వలసిన అసవరమున్నది. వారు ఇతరుల కొరకు ఆచరించదగ్గ విధంగా ఆదర్శంగా ఏర్పడవలెను. సేవలకు లభించిన ఈ అవాకశములను గౌరవ, మర్యాదలు, సంతోషమునకు మాత్రమే కారణమని భావించకూడదు. మనము సేవ చేయు అవకాశము లభించుట నిజంగానే ఆనందము, సంతోషకరమైన విషయము. దీనికి తోడుగా దైవభీతిలో గొప్ప స్థాయికి చేరినప్పుడు ఇది గౌరవము, సంతోషము కలిగించు విషయమగును. అప్పుడు ఇవి గౌరవము, ఆనంద స్థాయి అనబడును...దైవభీతి మార్గములలో అందరిని అల్లాహ్ తఆలా నడిపించుచు తమ తమ బాధ్యతలను నిర్వహించుటకు అనుగ్రహించుగాక! ఏదో ఒక విధంగా జమాఅత్ సేవ చేయు అనుగ్రహము లభించుచున్న వారందరు వర్తమాన ఖలీఫాకు

సహాయకులుగా నిలబడండి.”

*(ఖుత్బాతె మస్రూర్ సంపుటి 4 పుట 165,166*
*ముద్రణ ఖాదియాన్ 2005)*

ఖిలాఫత్ వ్యవస్థ విధేయత కొరకు జమాఅత్ సభ్యులు శూరా వ్యవస్థ ప్రాముఖ్యతను అర్థము చేసుకోవలసిన అవసరమున్నది. తద్వారా శూరా సమావేశములలో జమాఅత్ అభివృద్ధి గురించి ప్రతినిధుల ద్వారా వర్తమాన ఖలీఫాకు పంపబడు ప్రణాళికలు అన్ని విధాలా జమాఅత్, సంస్థ కొరకు లాభసాటిగా, ప్రయోజనము కలిగించు విధంగా మారును. అనంతరం ఆయా ప్రణాళికలను ఆచరించవలెను. ఈ విధంగా సంపూర్ణ రీతిలో వర్తమాన ఖలీఫా విధేయత వహించినట్లగును. ఈ కోణములో శూరా ప్రతినిధులు తమ స్థాయిని అర్థము చేసుకోవాలని, వర్తమాన ఖలీఫా విధేయత వహించాలని సూచించుచు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

“జమాఅత్ విషయములలో అభిప్రాయమివ్వడానికి వర్తమాన ఖలీఫా తరపున, జమాఅత్ తరపున పిలిచినప్పుడు ఎంత జాగ్రత్త అవసరమో గమనించండి. శూరా సమావేశములో సలహాలు ఇవ్వడానికి పిలిచినప్పుడు శూరా సమావేశముపై, శూరా ప్రతినిధులపై గొప్ప బాధ్యత మోపబడును. ఒక పవిత్ర సంస్థకు అతణ్ణి సభ్యునిగా నియమించబడును. ఎందుకనగా ఖిలాఫత్ వ్యవస్థ తర్వాత జమాఅత్‌లో అత్యంత పవిత్ర సంస్థ శూరా సమావేశమే. వర్తమాన ఖలీఫా పిలుచుచున్నప్పుడు, అల్లాహ్ తఆలా బోధన ప్రపంచములో వ్యాపింపజేయుటకు, జమాఅత్ సభ్యుల శిక్షణ, ఇతర సమస్యలను పరిష్కరించుటకు, ప్రజా సేవ కొరకు వర్తమాన ఖలీఫా సలహాలకు పిలిచినందున వెళ్లి సలహాలు ఇవ్వండని సభ్యులు తమ ప్రతినిధులుగా ఎన్నుకొని పంపినప్పుడు బాధ్యత ఎంత వరకు పెరుగునో ఆలోచించండి. ఇటువంటి భావనతో శూరా సమావేశములో కూర్చున్నచో ఇస్తిఘ్ఫార్ చదువుచు, దురూద్ పంపుచు శూరా కార్యక్రమాన్ని మొత్తం వినడం తప్ప

మరో ఆలోచన వచ్చే అవకాశమే లేదు. అలాంటప్పుడు అభిప్రాయము తెలుపాలని ఎప్పుడు నిలబెట్టినా నిజమైన, సంపూర్ణమైన బాధ్యతతో అభిప్రాయము చెప్పవచ్చును. ఎందుకనగా ఈ అభిప్రాయములు వర్తమాన ఖలీఫాకు పంపబడును. సభ్యులు చాలా ఆలోచించిన తర్వాతనే ఒక విషయములో అభిప్రాయము వెల్లడించారని వర్తమాన ఖలీఫా నమ్మును. అందుకే శూరా సూచించిన కొన్ని విషయములలో జమాఅత్‌నకు నష్టము కలిగే అవకాశమున్నదని వర్తమాన ఖలీఫాకు పక్కా సచామారము వున్నప్పుడు తప్ప దాదాపు శూరా సమావేశపు అభిప్రాయమును వున్నది వున్నట్లే అంగీకరించును. ఈ విషయము కూడ పవిత్ర ఖుర్‌ఆన్ బోధనకు విరుద్ధము కాదు. అల్లాహ్ తఆలా ఇందుకు అనుమతించెను. ఒక చోట అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను.

وَشَاوِرْهُمْ فِي الْأَمْرِ فَإِذَا عَزَمْتَ فَتَوَكَّلْ عَلَى اللهِ

*(ఆలె ఇమ్రాన్ 3:160)*

అనగా ప్రతి ముఖ్యమైన విషయములో వారితో అభిప్రాయము సేకరించుము. (ఈ ఆదేశము ప్రవక్తకు ఇవ్వబడెను) కాని నీవు ఏదేని నిర్ణయించుకున్నప్పుడు అల్లాహ్ తఆలానే నమ్ముము. ముఖ్యమైన విషయములలో సలహాలు సేకరించాలని ఇచట ఆదేశము వున్నది. ఈ ఆదేశము ప్రకారము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సలహాలు తీసుకునేవారు కూడ. ఎంత ఎక్కువగా సలహాలు సేకరించేవారనగా హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లు తెలిపిరి. తన అనుచరులతో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే ఎక్కువ సలహాలు తీసుకుంటున్నట్లు నేను ఏ వ్యక్తిని చూడలేదు."

*(ఖుత్బాతె మస్రూర్ సంపుటి 2 పుట 195,196)*

శూరా వ్యవస్థ రసూలె పాక్ సల్లల్లాహు అలైహి వసల్లం సున్నత్‌ను అనుసరించి ఏర్పాటు చేయబడినదని సందర్భానుసారము ఇచట తెలుపుట సముచితమని భావించబడెను. ఇది వర్తమాన ఖలీఫాకు అనేక విషయముల లో సలహా మాత్రమే ఇవ్వగలదు. తీర్మాణము తీసుకొనుటలో వర్తమాన

ఖలీఫాకు సర్వాధికారము గలదు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"బదర్ యుద్ధము సందర్భమున ఖైదీలతో వ్యవహరించు తీరు గురించి అధికుల అభిప్రాయమును ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రద్దు చేసి కేవలం హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్హు అభిప్రాయము ను స్వీకరించిరని చరిత్రలో గలదు. కొన్ని సార్లు అనుచరుల అభిప్రాయము నకు చాలా ప్రాధాన్యతనిచ్చిరి. ఉహద్ యుద్ధములో అనుచరుల సలహా మేరకే వారక్కడికి వెళ్లిరి. కాని వారికిష్టము లేకుండెను. మదీనాలో వుండి యుద్ధము చేయాలని వారు భావించిరి. ఈ సలహా తర్వాత వారు ఆయుధములు ధరించి బయటికి వచ్చినప్పుడు వారి సల్లం అభీష్టమునకు విరుద్ధంగా నిర్ణయము తీసుకోబడెనని అనుచరులకు అవగతమైనది. ఇక్కడే వుండి ఎదురించెదమని అనుచరులు వేడుకొనిరి. అప్పుడు వారిట్లనిరి. ప్రవక్త ఒకసారి నిర్ణయము తీసుకున్నప్పుడు దాని నుండి వెనుకంజ వేయడు. ఇప్పుడు అల్లాహ్ తఆలాను నమ్ముచు ముందుకు కదలండి. మరో సందర్భమున అనగా హుదైబియా శాంతి ఒప్పందము సమయమున ఒప్పందముపై సంతకము చేయకూడదని అనుచరులందరు ఏకగ్రీవంగా తెలిపినా వారు ఒప్పందముపై సంతకము చేసిరి. తర్వాత అల్లాహ్ తఆలా ఎంతటి గొప్ప ఫలితములు వెలువడించెనో చూడండి. విషయమును విస్తారంగా తెలుసుకొనుటకు సలహాలు తీసుకొను ఆదేశము గలదు. కాని సలహాను అంగీకరించుట అనివార్యము కాదు. వారి సల్లల్లాహు అలైహి వసల్లం సున్నత్ ప్రకారమే మన శూరా వ్యవస్థ ఏర్పడినది. లోతుగా విషయముల విశ్లేషణ జరుగుటకు ఖలీఫాలు సలహాలు సేకరిస్తారు. కాని శూరా అభిప్రాయాలన్నిటిని అంగీకరించుట తప్పనిసరికాదు. అందుకే శూరా కార్యక్రమము ముగిసిన తర్వాత నివేదిక పంపేటప్పుడు శూరా ఇలా సిఫారసు చేయుచున్నదని వ్రాస్తారు. శూరా ఇలా నిర్ణయించినదని వ్రాసే హక్కు లేదు. నిర్ణయము తీసుకునే హక్కు వర్తమాన ఖలీఫాకు మాత్రమే గలదు.

అలాంటప్పుడు శూరాను నిర్వహించే లేదా అభిప్రాయము సేకరించే అవసరమేమున్నదని కొందరికి ఆలోచన కలుగవచ్చును. విద్యావంతులైన వారికి కూడ నేడు ఇలాంటి ఆలోచన రావచ్చును. నేనింతకు ముందు తెలిపినట్లు శూరా సమావేశము అభిప్రాయములు తెలుపు ఒక సంస్థ మాత్రమే. నిర్ణయములు తీసుకునే పార్లమెంట్ స్థాయి దీనికి ఆపాదించరాదు. తుది తీర్పు కొరకు ఆయా విషయములు తప్పక వర్తమాన ఖలీఫాకు పంపబడును. నిర్ణయము తీసుకునే అధికారము వర్తమాన ఖలీఫాకు మాత్రమే వున్నది. ఈ అధికారము అల్లాహ్ తఆలా ఇచ్చినాడు. కాని నేనింతకు ముందు చెప్పినట్లు వర్తమాన ఖలీఫాలు తెలిసిన ప్రత్యేక పరిస్థితులు తప్ప దాదాపు అన్ని అభిప్రాయములు ఆమోదిస్తారు. కొన్ని సందర్భాలలో వచ్చినటువంటి అభిప్రాయముల గురించి కొన్ని ఇబ్బందుల వలన వర్తమాన ఖలీఫా వివరించడం భావ్యముగా భావించడు. సారాంశమేమనగా అభిప్రాయముల సేకరణతో ప్రయోజనము కలుగును. ఎందుకనగా విభిన్న ప్రాంతముల, వివిధ జాతుల, విభిన్న సమాజ స్థితుల ప్రజలు, తక్కువ, ఎక్కువ చదువుకున్న వారు అభిప్రాయములు తెలుపుతారు. ఇప్పుడు జమాఅత్ చాలా విస్తరించినది. వివిధ దేశముల నుండి వారి వారి పరిస్థితులను బట్టి అభిప్రాయములు అందుచుండును. ఈ అభిప్రాయముల వలన ఆయా దేశముల సాధారణ స్థితులు, జమాఅత్ జీవిత ప్రామాణికము, జమాఅత్ ప్రాపంచిక, ఆధ్యాత్మిక ప్రామాణికములు, వారి ఆలోచనా దృక్పథం వర్తమాన ఖలీఫాకు తెలిసిపోవును. తద్వారా రచించదలచిన ప్రణాళిక, పథకం గురించి సహాయం లభిస్తుంది. దేశముల కొన్ని అభిప్రాయములను పూర్తి అలాగే అంగీకరించకపోయినను వాటిని చూడడం, వినడం వలన వర్తమాన కలీఫాకు తప్పక ప్రయోజనముండును. సదుద్దేశముతో సలహా ఇచ్చు, అభిప్రాయము తెలుపే వ్యక్తి కనీస కర్తవ్యము. జమాఅత్ నుండి అభిప్రాయము సేకరించుట వర్తమాన ఖలీఫా హక్కుతో పాటు బాధ్యత కూడ."

*(ఖుత్బాతె మస్రూర్ సంపుటి 2 పుట 197–199)*

వర్తమాన ఖలీఫా మాటను తిరస్కరించుట తమను, తమ సంతానమును అల్లాహ్ తఆలా శుభముల నుండి, ధర్మము నుండి దూరము చేసుకొనుట అగును. ఈ విషయమును తెలుపుచు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"జమాఅత్‌ను గౌరవించనిచో, వర్తమాన ఖలీఫా మాటలను శ్రద్ధగా వననిచో క్రమ క్రమంగా అల్లాహ్ తఆలా శుభముల నుండి తమను మాత్రమే దూరము చేసుకొను వారు గాక తమ సంతానమును కూడ దూరము చేసుకొనువారగుదురు. ఈ ప్రపంచము మిమ్ములను ధర్మము నుండి దూరము తీసుకొని పోవుచున్నచో ఇది వరము కాదు నాశనమని గమనించండి. ఇది అల్లాహ్ తఆలా వరములను నిరికారించుటయే అగును. ఇది అల్లాహ్ తఆలా వరములను అగౌరవపరచుటయే అగును. ప్రతి జాతి నిరీక్షించుచున్న ఈ కాలపు ఇమామ్ బైఅత్ మనము చేసినామని మనము సదా గుర్తుంచు కోవలెను. వారి గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా ప్రియమైన పదములు వాడిరి. వారికి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సలాం పంపిరి. *(అల్‌మజముల్ ఔసత్ సంపుటి 3 మిన్ ఇస్ముహు ఈసా హదీస్ నంబర్ 4898 పుట 383,384 దారుల్ ఫిక్ర్ అమ్మాన్ ఉర్దన్ ప్రథమ ముద్రణ 1999)* ఇటువంటి వ్యక్తితో సబంధము కలిగి వుండుట ఏదో సాధారణ విషయమా ? ఇదొక గొప్ప సత్కారము. ఒక అహ్మదీకి ఇది లభించినది. ఈ సత్కారమును గౌరవించుట ప్రతి అహ్మదీయుని కర్తవ్యము. ఈ గౌరవము వలన ఆ అహ్మదీ కృతజ్ఞతలు తెలుపువాడగును. తద్వారా అతడు అల్లాహ్ తఆలా శుభములు గతము కంటే ఎక్కువ అవతరించినట్లు చూడును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో సంబంధము కలిగి వుండుట నోటి ప్రకటన మాత్రమే కాదు. మనము వారితో చేసిన ఇదొక బైఅత్ ప్రతిజ్ఞ. వారి తర్వాత వారి నామమున వర్తమాన ఖలీఫాతో ప్రతిజ్ఞ చేసివున్నాము. ప్రతి అహ్మదీ ఈ బైఅత్ అంశమును అర్థము చేసుకోవలసిన అసవరమున్నది. బైఅత్ అనగా తమను విక్రయించుట.

అనగా తమ కోరికలు, తమ ఆశయములన్నియు, మనోభావాలన్నియు అల్లాహ్ తఆలా ఆదేశములకై త్యాగము చేయుట. వాటి ప్రకారము తమ జీవితము గడుపుటకు ప్రతిజ్ఞ చేయుట. అల్లాహ్ తఆలా ఉపస్థితుడై చూస్తున్నాడనే భావనతో తమ ఇష్టమును పూర్తిగా వీడుట. అల్లాహ్ తఆలాతో కలిసే రోజు, ప్రతి ప్రతిజ్ఞ గురించి ప్రశ్నించబడే రోజు గురించి నమ్మకమున్నచో మానవుని రోమాలు బొడుసుకొనును.”

*(ఖుత్బాతె మస్రూర్ సంపుటి 8 పుట 191,192)*

ఖిలాఫత్‌తో సత్సబంధము కలిగి వుండుట గురించి ఇట్లనిరి.

“మీరు ప్రగతి చెందదలచినచో, ప్రపంచమును జయించదలచినచో మీరు ఖిలాఫత్‌తో సంబంధము కలిగివుండగలరని నేను మీకు ఉపదేశించు చున్నాను, మీకు సందేశమిచ్చుచున్నాను. అల్లాహ్ తఆలా ఈ సూత్రమును గట్టిగా పట్టుకోగలరు. ఖిలాఫత్‌తో ముడిపడి వుండుటలోనే మన ప్రగతి మొత్తం ఆధారపడి వున్నది.”

*(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 30 మే 2003)*

“అల్లాహ్ తఆలా మీకు ఖిలాఫత్ వరమిచ్చి మిమ్ములను సత్కరించెను. అన్ని రకాల అభివృద్ధి కొరకు ఇదొక శుభకరమైన మార్గము. ఐక్యత, ఏకత్వ స్థాపన కొరకు, సఫలములను పొందుటకు సదా ఖిలాఫత్‌తో సత్సంబంధము కలిగివుండండి. ఈ మాహా గొప్ప వరముతో తరతరాలుగా ముడిపడి వుండాలని తమ సంతానమునకు కూడ సూచించండి. దీని మర్యాద, దృఢత్వము కొరకు సదా కృషి చేయండి. ఈ మార్గములో ఎదురయ్యే ప్రతి త్యాగమునకు సిద్ధముగా వుండండి.”

*(మషఅలె రాహ్ సంపుటి 5 పుట 32,33)*

“ఈ కాలములో అల్లాహ్ తఆలా వాగ్దానములు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్పష్టమైన ఆదేశముల ఆధారంగా ఖిలాఫత్‌తో సంబంధము కలిగివున్నప్పుడే విశ్వాస, ఆచరణ ప్రగతి సాధ్యమగును. ఎంత పెద్ద విద్యావంతుడైనా లేదా మేధావి అయినా లేదా బాహ్య రూపంలో ఎంత

గొప్ప ఆధ్యాత్మిక స్థాయికెదిగినా ఆశించిన రీతిలో వర్తమాన ఖలీఫాతో సరియైన ప్రామాణికములో సంబంధము లేకున్నచో జమాఅత్ అభివృద్ధి లేదా ఏదేని ఆధ్యాత్మిక ప్రగతిలో అతని ఈ స్థాయి ఎలాంటి ప్రభావము చూపదు. ఈ విషయమును లోతుగా అర్థము చేసుకొనుటకు అల్లాహ్ తఆలా అందరిని అనుగ్రహించుగాక!"

*(2014 పాకిస్తాన్ శూరా ప్రతినిధుల పేరిట*
*హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా*
*బినస్రిహిల్ అజీజ్ సందేశము,*
*అల్ ఫజల్ 23-29 మే 2014 పుట 1)*

"తనను తాను అహ్మదీ అని ప్రకటించు కొంటున్న తరుణంలో సదా జమాఅత్ వ్యవస్థతో గట్టి సంబంధము కలిగివుండుట, అహ్మదియ్యా ఖిలాఫత్‌తో విశ్వసనీయ, విధేయత సంబంధము కలిగి వుండుట ఒక అహ్మదీయుని కనీస కర్తవ్యము. ఎందుకనగా బైఅత్ చేసినప్పుడు ఈ ప్రతిజ్ఞ చేసివుండెను. క్రొత్తగా బైఅత్ చేసినవారు అనగా పూర్తి నమ్మకముతో హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రకటనను అర్థము చేసుకొని బైఅత్ చేసినవారు అల్లాహ్ తఆలా కృపానుసారము బైఅత్ నిబంధనలను శ్రద్ధగా గమనించుచున్నారు. చాలా మంది నాకు ఉత్తరములు కూడ వ్రాస్తుంటారు."

*(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 30 అక్టోబర్-5*
*నవంబర్ 2015 పుట 6)*

"హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్ చేసి ఖిలాఫత్ వాగ్దానము చేయబడిన విశ్వాసులలో చేరినానని నేడు ప్రకటించుచున్న ప్రతి అహ్మదీ అల్లాహ్ తఆలా ఆదేశముల ప్రకారము తమలో పుణ్య మార్పులు సృష్టించుకొనుటకు ప్రయత్నించుట అతని కర్తవ్యమగును. అల్లాహ్ తఆలా ఖిలాఫత్ వంటి వరముతో మనందరిని సత్కరించాడని ప్రతి పురుషుడు, ప్రతి స్త్రీ, ప్రతి బాలుడు, ప్రతి యువకుడు అర్థము

చేసుకోవలెను. ఇందుకు అర్హులగుటకు మనము శక్తివంచన లేకుండా కృషి చేయవలెను. విశ్వాసులతో అల్లాహ్ తఆలా చేసిన వాగ్దాన వరములను పొందుటకు మనము ప్రయత్నించవలెను. ఎందుకనగా ఖిలాఫత్ వరము కూడ వారిపైనే అవతరించబడెను. ఏ సత్కర్మలను అలవర్చుకోవలెనని అల్లాహ్ తఆలా ఆదేశించెనో వాటిని మనము మన జీవితములోని భాగముగా చేసుకొనవలెను. నేడు మనము మన స్థితిగతులను మార్చుకొనుటకు, అనంతరం వాటిపై స్థిర స్వభావముతో నిలుచుటకు సరియైన శ్రద్ధ చూపనిచో దూరము వెళ్ళుచు వెళ్ళుచు తిరిగి రాని లోకానికి చేరుకొందుమని గుర్తుంచుకోగలరు. ఫలితముగా ఖిలాఫత్‌తో ముడిపడి వున్న వరమునకు కూడ మనము అర్హత కోల్పోయే ప్రమాదముంది. తద్వారా మనము మాత్రమే కోల్పోక మన సంతానమును కూడ దూరము చేయువారమగుదుము... ఈ వరమును రక్షించుకొంటూ తమ భావితరాలలో దీని ప్రాముఖ్యతను కల్పించుట నేడు మన అత్యంత పెద్ద బాధ్యత, కర్తవ్యము కూడ. ఎట్టి కఠినమైన పరిస్థితిలోనైనా అనగా ప్రాణము, ధనము, సమయము, స్వాభిమానము త్యాగము చేయవలసి వచ్చినను త్యాగము చేయుచు అహ్మదియ్య ఖిలాఫత్‌ను సదా రక్షించుకోవాలని తన సంతానముతో ప్రతిజ్ఞ చేయించవలెను. తమ సంతానములో, తమ జాతిలో, ప్రపంచములో ఇస్లాం, అహ్మదియ్య సందేశమును అందించుటకు ప్రయత్నించు చుండవలెను."

*(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 24-30 మే 2013 పుట 8)*

"మీలోని ప్రతి ఒక్కరు దుఆల వైపు ఈధిక శ్రద్ధ చూపడం తప్పనసిరి. తమను తాము ఖిలాఫత్‌తో జోడించండి. ఖిలాఫత్‌తో సంబంధమున్నప్పుడే ప్రగతి మొత్తం, సఫలములన్నియు లభించుననే రహస్యమును గమనించండి. తనను తాను ఇమామ్‌తో జోడించుకున్న వ్యక్తి మాత్రమే ప్రయోజనకారిగా మారును. ఇమామ్‌తో తనను తాను దూరము చేసుకున్న వ్యక్తి ప్రపంచ విద్యలన్నియు తెలిసివున్నను శూన్యముతో సమానం. మీ తెలివితేటలు, ప్రణాళికలన్నియు ఖిలాఫత్‌ను అనుసరించినప్పుడే, మీరు తమ ఇమామ్

వెనుక అతని సూచనల ప్రకారము నడిచినప్పుడే అల్లాహ్ తఆలా సహాయ సహాకారాలు లభించును.”

*(దిన పత్రిక అల్ ఫజల్ 30 మే 2003 పుట 2)*

ఖిలాఫత్‌నకు సహకరించుట గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఆధారముగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

“ఈ విషయము గురించి ఒక ఖుత్బాలో మురబ్బీలకు, ఉలమాలకు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఎంతో ముఖ్యమైన ఉపదేశము చేసి వుండిరి. వారిట్లనిరి. ధర్మము పట్ల వ్యాకులత, సంస్థ గురించి వినమ్రత కలిగివున్న, అల్లాహ్ తఆలా సంస్థ మంచి నామముతో ప్రపంచములో కొనసాగాలని, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో ఇస్లాంనకు లభించిన గౌరవము మరల లభించాలని, ఇందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం చేసిన కృషి విఫలము కాకూడదని భావించు ప్రతి విశ్వాసి రాత్రింవబళ్ళు ఖలీఫాకు సహకరించుచు ఆలోచనాపరంగా కూడ జమాఅత్ సంస్కరణ జరగాలని ప్రయత్నించవలెను. వివాహముల సందర్భమున ఖర్జూర ఫలముల కొరకు ప్రజలు తమ జోలీలను పర్చుకొంటారు. (కొన్ని ప్రాంతాలలో ఖర్జూర ఫలములు పంచేబదులు గాలిలో ఎగిరేస్తారు. అప్పుడు ప్రజలు తమ జోలీలను పర్చుకొను ఆచారము వున్నది.) ఇదే విధంగా జమాఅత్ సంస్కరణ కొరకు ఖలీఫా ఏదైనా ఆదేశించినప్పుడు దానిని పట్టుకోండి. మందబుద్ధి గల వ్యక్తి కూడ అర్థము చేసుకొని ధర్మమును సరియైన రీతిలో ఆచరించుటకు మార్గము పొందు నంత వరకు జమాఅత్ సభ్యులకు వాటిని పదే పదే తెలియజేయండి.”

*(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 19–25 జూన్ 2015 పుట 8)*

“ఖిలాఫత్ వరమే జమాఅత్‌నకు ప్రాణము. కనుక జీవితము ఆశించుచున్నచో అహ్మదియ్య ఖిలాఫత్ పట్ల వినమ్రత, విశ్వసనీయతతో సంబంధము ఏర్పరచుకోండి. మీ ప్రతి అభివృద్ధి రహస్యము ఖిలాఫత్‌తో

ముడిపడివుండుటలోనే దాగి వున్నందున సంపూర్ణ రీతిలో ఖిలాఫత్‌ను అనుసరించండి. వర్తమాన ఖలీఫా ఆశయమే మీ ఆశయము అగునట్లు మారండి. వర్తమాన ఖలీఫా అడుగుజాడలలో మీ అడుగులు పడవలెను. వర్తమాన ఖలీఫా సంతోషమే మీ లక్ష్యము కావలెను."

*(మాస పత్రిక ఖాలిద్ సయ్యిద్నా తాహిర్ నం. మార్చి, ఏప్రిల్ 2004 పుట 4)*

"ఖిలాఫత్ శుభములు ఎల్లప్పుడు కొనసాగుటకు ఖిలాఫత్ పటిష్టత కొరకు ప్రతి ఇక్కరు కృషి చేయవలెను....తమలో ప్రత్యేక మార్పులు కల్గించుకొనుము. విశ్వాసము, విధేయతలో గతము కంటే ఎక్కువ ప్రగతి సాధించండి....సత్కర్మలు చేయుచు, ఖిలాఫత్‌ను అనుసరించినవాడే అహ్మదియ్య జమాఅత్ నాయకుడు."

*(ఖుత్బా జుమా 27 మే 2005)*

"ఇస్లాం, అహ్మదియ్యత్ పటిష్టత, ప్రచారము, ఖిలాఫత్ వ్యవస్థ కొరకు తుది శ్వాస వరకు ప్రయత్నించవలెను. ఇందుకు పెద్ద పెద్ద త్యాగములు సమర్పించుటకు సదా సిద్ధముగా వుండవలెను. అహ్మదియ్య ఖిలాఫత్‌ను ఎల్లప్పుడు అనుసరించాలని తమ భావితరాలకు కూడ సూచించుచుండవలెను. వర్తమాన ఖలీఫాతో ప్రేమను వారి హృదయముల లో పూరించవలెను. ఇదెంత అద్భుతమైన గొప్ప లక్ష్యమనగా ఈ ప్రతిజ్ఞను నిర్వర్తించుటకు, దీని ఆశయములను చేరుకొనుటకు ఒక మహా సంకల్పము, ఉత్సాహము అవసరముండును."

*(మాసపత్రిక అన్నాసిర్ జర్మని జూన్-సెప్టెంబర్ 2003 పుట 1)*

"అల్లాహ్ తఆలా వాగ్దానములను పూర్తి చేయువాడని గుర్తుంచు కొనుము. అతడు నేడు కూడ తన ప్రియమైన మసీహ్ ఈ ప్రియమైన జమాఅత్‌ను కరుణించుచున్నాడు. మమ్ములను అతడెన్నడు వీడడు. ఎన్నడు వీడనే వీడడు. అతడు తన మసీహ్‌తో చేసిన వాగ్దానములను గత ఖలీఫాల హయాంలో పూర్తి చేసినట్లే నేడు కూడ పూర్తి చేస్తున్నాడు.

గతములో తన దయ, కరుణతో అనుగ్రహించినట్లే నేడు అనుగ్రహించు చున్నాడు, భవిష్యత్తులో కూడ అనుగ్రహించును. ఇన్ షా అల్లాహ్....కనుక దుఆలు చేయుచుండండి. అతని వైపు మోకరిళ్ళుచు అతని శుభములను యాచించుచు అతని ఆస్థానములో తిష్ట వేయండి. ఆ గట్టి సూత్రమును పట్టుకొని వున్నంత వరకు ఎవరు మీకు నష్టము కలిగించలేరు. అల్లాహ్ తఆలా అందరిని ఇందుకు అనుగ్రహించుగాక! ఆమీన్."

*(ఇర్షాద్ హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ దివి:21 మే 2004)*

వాస్తవానికి వర్తమాన ఖలీఫా ప్రతి ఆదేశమును అతి శ్రద్ధతో వినుట ప్రతి స్వచ్ఛమైన అహ్మదీయుని కర్తవ్యము. ఎందుకనగా ఈ పిలుపు ఒక స్వచ్ఛమైన విశ్వాసి దిశను మార్చివేయును. ఇందులో అల్లాహ్ తఆలా సహాయ సహకారాలు దాగి వుండును. అల్లాహ్ తఆలా ప్రత్యేక అనుమతి తో వర్తమాన ఖలీఫా మాట్లాడును. అన్వేషించినా లభించనటువంటి, ప్రపంచము కోల్పోయిన విజ్ఞానములు అతని నోట వెలువడును. అవసరమును బట్టి దైవ అభీష్టము మేరకు అతడు విశ్వాసులకు ఆచరించాలని పిలుపునిచ్చును. విభిన్న రకాల అభివృద్ధి సరియైన రీతిలో వర్తమాన ఖలీఫాల ఆదేశముల ద్వారానే లభించును. కావున విజ్ఞానముల తో నిండి వున్న వర్తమాన ఖలీఫా ప్రసంగాలు, ఖుత్బాలు, తరగతులు, సందేశములను క్రమం తప్పకుండా అతి శ్రద్ధతో స్వయంగా వినవలెను, పిల్లలకు వినిపించవలెను, కుటుంబ సభ్యులకు వినిపించ వలెను, ఇతర బంధు మిత్రులకు కూడ సూచించుట ప్రతి అహ్మదీయ స్త్రీ పురుషుని కర్తవ్యము.

వర్తమాన ఖలీఫా మనకు ఆదేశించుచున్నదేమిటి? మనతో వారు ఆశించుచున్నదేమిటి? ఇలాగే తెలియును. ఈ ఆదేశములు, ఉపదేశముల ను శ్రద్ధగా వినని వ్యక్తి సంపూర్ణ రీతిలో విధేయత వహించు భాగ్యమును కోల్పోవును. ఫలితంగా ఇహపరలోకములో పూరించలేని నష్టమునకు

కారణమగును.

ఖిలాఫత్ పట్ల విధేయత వహించుటయే ఒక నిజమైన విశ్వాసి కర్తవ్యము. అతడు అనుక్షణం ఖిలాఫత్‌తో సత్సంబంధము కలిగి వుంటూ విశ్వసీయతతో వ్యవహరించవలెను. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

“అల్లాహ్ తఆలా హస్తము జమాఅత్‌పై వుండును. ఇందులో ఇదే రహస్యము గలదు. అల్లాహ్ తఆలా ఏకత్వమును ఇష్టపడును. విధేయత వహించనంత వరకు ఈ ఐక్యత ఏర్పడదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో అనుచరులు గొప్ప మేధా శక్తి కలిగివుండిరి. అల్లాహ్ తఆలా వారిని అలాగే పుట్టించెను. వారికి రాజకీయ సూత్రములు కూడ బాగుగా తెలిసియుండెను. ఎందుకనగా తర్వాత హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తఆలా అన్హు, హజ్రత్ ఉమర్ రజియల్లాహు తఆలా అన్హు, ఇతర అనుచరులు ఉత్తరాధికారులుగా నయమించబడినప్పుడు, వారికి ప్రభుత్వము లభించినప్పుడు వారెంత గొప్పగా, ఎంత మంచిగా ప్రభుత్వ బాధ్యతలను నిర్వహించినారో చూసి వారి ప్రతిభ సామర్థ్యమును బాగా తెలుసుకొనవచ్చును. కాని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హయాంలో వారు చెప్పిన విషయమునకు బదులు తమ అభిప్రాయూలు, తెలివి తేటలను హీనంగా భావించేవారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పిన దానిని తప్పనిసరిగా ఆచరించేవారు....అవివేకులైన వ్యతిరేకులు ఇస్లాం ఖడ్గముతో వ్యాపించినదని అంటారు. కాని ఇది పొరపాటు. వాస్తవమేమనగా హృదయ నరాలు విధేయత నీటితో నిండి ప్రవహించెను. విధేయత, ఐక్యత వల్లనే వారు ఇతరుల హృదయములను జయించిరి....మీరు మసీహ్ మౌవూద్ జమాఅత్ అనబడి అనుచరులలో కలిసిపోవాలని ఆశించుచున్న తరుణంలో మీరు అనుచరుల లక్షణములను తమలో కల్పించుకోగలరు. పరస్పరం అటువంటి విధేయత, సోదరభావము ఏర్పడవలెను. ప్రతి పరిస్థితిలో అనుచరుల వలె మీరు

సిద్ధము కావలెను.”

*(తఫ్సీర్ అన్నిసా అధ్యాయము సూక్తి 60, తఫ్సీర్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంపుటి 2 పుట 246-248)*

ఖిలాఫత్ వరమును గౌరవించువారమగుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! మనము మన ప్రతిజ్ఞను పూర్తి చేయువారమగుదుము గాక! జీవిత తుది శ్వాస వరకు ఖిలాఫత్‌ను అనుసరించుచుండవలెను. తద్వారా తరతరాలుగా ఈ వరము మనకు లభించుచుండును. ఆమీన్. ఖిలాఫత్ మాటలను వినే వరకు మాత్రమే పరిమితం కాకుండా ఆచరించువారమగుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! అల్లాహ్ తఆలా ఆశయము మేరకు మనము ఖిలాఫత్ బహుమానమును రక్షించుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక!

# خلافت کا فیضان

خُدا کا یہ احسان ہے ہم پہ بھاری کہ جس نے ہے اپنی یہ نعمت اُتاری
نہ مایوس ہونا گھٹن ہو نہ طاری رہے گا خلافت کا فیضان جاری

نبوت کے ہاتھوں جو پودا لگا ہے خلافت کے سائے میں پھولا پھلا ہے
یہ کرتی ہے اس باغ کی آبیاری رہے گا خلافت کا فیضان جاری

خلافت سے کوئی بھی ٹکر جو لے گا وہ ذلت کی گہرائی میں جا گرے گا
خدا کی یہ سنّت ازل سے ہے جاری رہے گا خلافت کا فیضان جاری

خدا کا ہے وعدہ خلافت رہے گی یہ نعمت تمہیں تاقیامت ملے گی
مگر شرط اس کی اطاعت گزاری رہے گا خلافت کا فیضان جاری

محبت کے جذبے، وفا کا قرینہ اخوّت کی نعمت ،ترقی کا زینہ
خلافت سے ہی برکتیں ہیں یہ ساری رہے گا خلافت کا فیضان جاری

الٰہی ہمیں تو فراست عطا کر خلافت سے گہری محبت عطا کر
ہمیں دکھ نہ دے کوئی لغزش ہماری رہے گا خلافت کا فیضان جاری

(محترمہ صاحبزادی امتہ القدوس بیگم صاحبہ)

(ఉర్దు పద్యము తెలుగు భాషలో)

**ఖిలాఫత్ కా ఫైజాన్**

1. ఖుదా కా యె ఇహ్‌సాన్ హై హమ్ పై భారీ
కె జిస్‌నే హై అప్‌నీ యె నీమత్ ఉతారీ
2. నా మాయూస్ హెూనా ఘుటన్ హెూ నా తారీ
రహేగా ఖిలాఫత్ కా ఫైజాన్ జారీ
3. నుబువ్వత్ కే హాతోం జో పౌదా లగా హై
ఖిలాఫత్ కే సాయా మే ఫూలా ఫలా హై
4. యెు కర్‌తీహై ఉస్ బాఘ్‌కీ ఆబ్‌యారీ
రహేగా ఖిలాఫత్ కా ఫైజాన్ జారీ
5. ఖిలాఫత్ సే కోయీ భి టక్కర్ జో లేగా
వో జిల్లత్‌కీ గెహ్‌రాయీ మేం జాగిరేగా
6. ఖుదా కీ యె సున్నత్ అజల్‌సే హై జారీ
రహేగా ఖిలాఫత్ కా ఫైజాన్ జారీ
7. ఖుదా కా హై వాదా ఖిలాఫత్ రహేగీ
యె నీమత్ తుమేం తా ఖియామత్ మిలేగీ
8. మగర్ షర్త్ ఇస్‌కీ ఇతాఅత్ గుజారీ
రహేగా ఖిలాఫత్ కా ఫైజాన్ జారీ
9. ముహబ్బత్ కె జజ్‌బే వఫాకె ఖరీనె
అఖువ్వత్ కీ నీమత్, తరఖ్ఖీ కా జీనా
10. ఖిలాఫత్ సే హీ బర్‌కతైం హైం యె సారీ
రహేగా ఖిలాఫత్ కా ఫైజాన్ జారీ
11. ఇలాహీ హమేం తూ ఫిరాసత్ అతాకర్
ఖిలాఫత్‌సే గహ్‌రీ ముహబ్బత్ అతాకర్
12. హమేం దుఖ్ నా దే కోయీ లఘ్‌జిష్ హమారీ
రహేగా ఖిలాఫత్ కా ఫైజాన్ జారీ

# ఖిలాఫత్ శుభములు

**(ఉర్దు పద్యము : అనువాదము)**

1. మనపై అల్లాహ్ తఆలా గొప్ప ఉపకారమిది, అతడు మనకు ఈ వరము ప్రసాదించెను.

2. నిరాశకు గురి కాకుము, బాధ పడకుము, ఖిలాఫత్ శుభము కొనసాగును.

3. ప్రవక్తృత్వ హస్తములచే నాటబడిన మొక్క ఖిలాఫత్ ద్వారా పెంచి పోషించబడెను.

4. ఇది ఆ తోటకు నీరు పారించును. ఖిలాఫత్ శుభము కొనసాగును.

5. ఖిలాఫత్‌ను ఎదురించిన వ్యక్తి అవమానములో పాతాళానికి దిగజారి పోవును.

6. అల్లాహ్ తఆలా ఈ సున్నత్ (పద్ధతి) ఆది నుండి కొనసాగుతుంది. ఖిలాఫత్ శుభము కొనసాగును.

7. ఖిలాఫత్ కొనసాగునని అల్లాహ్ తఆలా వాగ్దానము చేసెను. ఈ వరము మీకు ప్రళయ దినము వరకు లభించును.

8. కాని విధేయత దీనికి ప్రథమ నిబంధన. ఖిలాఫత్ శుభము కొనసాగును.

9. ఇది ప్రేమపూర్వక మనోభావాలు, విశ్వసనీయతకు పునాది, సోదరభావ బహుమానము, ప్రగతికి మెట్టు.

10. ఖిలాఫత్‌తోనే అనుగ్రహములన్నియు ముడిపడివున్నవి. ఖిలాఫత్ శుభము కొనసాగును.

11. ఓ అల్లాహ్ మాకు జ్ఞానము ప్రసాదించుము. ఖిలాఫత్ పట్ల గట్టి అభిమానము నొసంగుము.

12. మా తప్పులు మాకు బాధ కలిగించకుండా అనుగ్రహించుము! ఖిలాఫత్ శుభము కొనసాగును.

*(శ్రీమతి సాహిబ్జాదీ అమతుల్ ఖుద్దూస్ బేగం గారు)*